# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోడర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| మద్రాసు నుండి నెల్లూరు | హన్నాకృప డెస్క్ | 8 |
| 150 రూపాయలు చూపించిన దేవుడు | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 9 |
| తప్పిపోయిన తండ్రి | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు | 12 |
| ఆక్టోబర్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| ప్రార్ధించి నెమ్మది పొందాను | చోరగుడి కనికరమ్మ , కోలవెన్ను | 18 |
| కీ॥శే॥ వై . యస్. చిన్న కొండారెడ్డి, | స్వీయచరిత్ర | 20 |
| నా దేవుడు నాకు చేసిన మేలు | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 22 |
| పీతోను - రామసేస్ | హన్నాకృప డెస్క్ | 23 |
| పాతనిబంధన గ్రందముల వివరణ | బ్ర ॥ డి. అబ్రహాం శామ్యూల్ శర్మ | 24 |
| మీకు తెలుసా ? | హన్నాకృప డెస్క్ | 24 |
| ఎఫెసులో పౌలు | హన్నాకృప డెస్క్ | 25 |
| అల్ఫా ఓమెగ...... | బి.ఎ. విజయం, బేస్తవారిపేట | 26 |
| The Matchless Jeus | శ్రీమతి . కమల సరోజిని దేవి, నంధ్యాల | 27 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**


సంపుటి : 10    సంచిక : 4


THE NATIONAL CHURCH OF INDIA 1958

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church
Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital
Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందే నమ్మిక యుంచుడని ఆజ్ఞాపించుము.

ఈలోకములో మనం బ్రతుకుతున్నాము. ఇప్పుడు బ్రతికి ఉన్నవాళ్ళందరు చనిపోయేటంత వరకు బ్రతకాలి. బ్రతుకుతారు అయితే ఏ ఒక్కరు ఒకేలాగ బ్రతకరు. ఏ రకమైనా బ్రతుకు బ్రతుకుతున్నా- అంటే లోకము దృష్టిలో ధనవంతునిగానో, ధనహీనునిగానో, ఆరోగ్యముగానో, అనారోగ్యముగానో, భక్తిపరులుగానో, భక్తిలేనివారిగానో అలా ఎన్నో! అయితే ఒక ప్రశ్న. ఈ బ్రతుకులో సుఖముగా ఉన్నామా? లాజరు ధనవంతుని కథలో ధనవంతుడు బహుగా సుఖపడుచున్నాడు. సుఖముగా ఉండటానికి తన దగ్గర ఉన్న దేనిని ఎవరితో పంచుకోవటంలేదు. అతను ఈ లోకములో ఏ పాపముచేసి నరకానికి వెళ్ళాడో తెలియ పరచబడలేదు. కాని, అతను ఈ లోకములో జీవించి ఉన్నప్పుడు అతనికిష్టమైన రీతిలో సుఖము అనుభవించాడు అని అబ్రాహాము అంటున్నాడు.

ఇప్పుడు మనమున్న స్థితిలోనే దేవుడు మనకు ఏర్పాటు చేసిన బ్రతుకులో సుఖముంది. ఈ లోకములో ధనవంతులైన వారి వలె వారికిష్టమైన రీతిలో సుఖము అనుభవించాలని కోరుకొనేవారు దేవుడు మనకు ఏర్పాటు చేసిన సుఖమును గ్రహించలేరు. అంతే కాదు "ఈ లోకంలో ఏ ధనవంతుడైనా సుఖించుటకొరకు తను చేసుకొనిన ఏర్పాట్లు కొంత కాలానికి సుఖముగా కనబడనందు వలన తన కంటే ధనవంతులైన వారు జీవిస్తున్న సుఖమైన జీవితం తనకు కావాలని కోరుకొని, అతని దగ్గర అంత ధనములేక ఏమీ లేని బీదవానికన్నా హీనుడై పోతున్నాడు.

బైబిలు అబద్ధం ఆడదు. మోసం చెయ్యదు. తిమోతి వ్రాసిన ఉత్తరంలో పౌలుగారు దేవుని బిడ్డలు ఈ లోకములో సుఖముగా జీవిస్తారు. అది డబ్బుతో వచ్చేది కాదు. ఒకవేళ "నా నిమిత్తము, సువార్త నిమిత్తము ఎవరు ఏమి పోగొట్టుకొనినను ఈ లోకములోనే ఒకటికి వందరెట్లు తిరిగి ఇవ్వబడుతుంది" అని యేసుప్రభువు వాగ్దానము.

ధనము ఎందుకు కావాలి? సుఖముగా బ్రతకటానికి. ఒకవేళ కష్టాలువస్తే, దాచిన డబ్బును ఉపయోగించి గట్టెక్కటానికి. బ్యాంకులో ఉంటే నమ్మకం. ఏ క్షణంలో అయినా, ఏటువంటి పరిస్థితులలో అయినా, అర్ధరాత్రి అయినా, వేరే ఊరిలో ఉండినా ఎ.టి.యమ్. ఆదుకొన గలదు. అంతకంటే నమ్మదగిన యేసుప్రభువును మనం ఎందుకు నమ్ముకోలేము?

ఈ లోకములో మనలను సుఖముగా జీవింపజేసే యేసయ్య మీదనే మన విశ్వాసము ఉంచితే – ఈ లోకములో మనం దేనిని ఎక్కువగా ప్రేమిస్తామో, దేనిని ఎక్కువగా ధ్యానిస్తామో, దాని మీద మన విశ్వాసం పెరుగుతుంది.

ఉదయం 10 గంటలకు పోస్టాఫీసు వద్ద కారు స్టార్ట్ చేస్తున్న నన్ను ఎవరో దూరం నుండి పిలుస్తున్నారు. అతనిని చూసాను. ఎప్పుడు చూశానో గుర్తు రావటం లేదు. లావుగా, ఎత్తుగా ఉండి, అసహ్యంగా మాసిన గడ్డం, రేగిన తల. దగ్గరకి వచ్చిన తర్వాత కూడ నేను గుర్తు పట్టలేదు. తనను తను పరిచయము చేసుకొనిన తర్వాత కూడ గుర్తు పట్టటానికి నా కిష్టం కాలేదు.

మంచి ఉద్యోగం, మంచిగా ఉద్యోగం చేసే భార్య. మంచి చదువు, చదువుకున్న కొడుకు. అయితే అతని వికారమైన ఆకారానికి మూలం ఏమిటి?

ఎలా ఉన్నావు? అని అడిగాను. 'బాగున్నానన్నా! 45 లక్షలతో ఒక ఇల్లు కట్టించాను' అన్నాడు. ఈ ఆకారమేంటి? అని అడిగాను. 'ఇంకొక ఇల్లు మొదలు పెట్టాను. ఇప్పటికి 25 లక్షలు అయింది' అని చెప్పాడు. అతని ప్రస్తుత జీవనానికి మూలం ఇండ్లు కట్టుకోవటం. అతని ఆయుష్షు ఎంత? ఇంకెంత కాలముంటాడు? తిన్నడా, తాగాడా, మంచి గుడ్డకట్టాడా? ఈ జీవితం ఎందుకు జీవిస్తున్నాడు.

సుఖముగా జీవిస్తున్నమా? ఎవరికి వారు ఈ రోజంతా సుఖంగా జీవించామా? యేసుతో జీవించామా? ఈ లోకములో ఏరోజు కా రోజు యేసుతో జీవిస్తే, మరణము కూడా సుఖంగా ఉంటుంది. **(సశేషం)**

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 15

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

## 31. ప్రకాశమయ్యా! అక్కడే ఆగండి.

రాత్రి 8 గంటలయింది. అందరం భోంచేస్తున్నాం. పోలీసాఫీస్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తి గేట్ తెరుచుకొని తన వెంట ఇంకొక వ్యక్తిని పిలుచుకొని ఇంటి ముంగిటికి వచ్చి "అయ్యగారూ! అయ్యగారూ! అని కేకలు వేస్తూ, మీతో మాటలాడాలి రండి" అని పిలువగా, అన్నము తింటూవున్న నేను బయటికి వచ్చాను. నా కంటే పొడవుగా, బలంగా ఉన్నారు. నేను గౌరవంగా, "ఏమండీ! ఇప్పుడు వచ్చినారు. ఏమంత అర్జెంట్ పని" అని అన్నాను. ఆ వ్యక్తి కోపంతో "ఏం మీరు ఇతనికి ఐదురూపాయలు జరిమానా వేశారంట. ఎందుకు?" అన్నారు. నేను ఆపి, 'వేయలేదు. ఉదయం కనుకుందాము, ఉదయం రండి' అన్నాను. మరింత కోపంతో "నేనేమి చేస్తానో చూడు. నీవు మీ నంద్యాలకు పోవాలి" అని ఏమేమో పిచ్చిమాటలు మాట్లాడు తుంటే "నా ప్రియ స్నేహితుడా! నీవు త్రాగియున్నావు. రేపు రా!" అని నేను గట్టిగా అన్నాను. ఆయన మరింత కోపంగా మాట్లాడుతు ఉన్నాడు. నాకు కోపం వచ్చింది. నా యెడమ చేతితో అతని మెడబట్టి నెట్టి "రేపు రా!" అంటూ తలుపు వేశాను. మా అరుపులు విని కాంపౌండ్ గోడ చుట్టూ వున్న సంఘస్థులు చూస్తూ, వింటూ వుంటే "ఏమయ్యా, మీలో ఒక్కరైనా ఎందుకు అయ్యగారిని ఇట్లు అంటున్నావని అనకూడదా? వేడుకగా చూస్తున్నారా? పొండి" అని అరిచాను.

రెండు దినాల తరువాత మధ్యాహ్నం నేను సైకిల్ పై టౌన్‌కు వెళ్ళుచుండగా నాతో వాదించిన వ్యక్తి నన్ను చూచి ప్రక్కదారి పోవుటకు ప్రయత్నించగా "హలో! మీరు అక్కడ ఆగండి" అని గట్టిగా అరవగా, ఆ వ్యక్తి అట్లే నిలబడి యుండెను. ఇక నా వంతు. "హలో! మిస్టర్, ఎందుకు మీరు అమర్యాదగా ప్రవర్తించారు?" అని ఇంకొన్ని మాటలు మాట్లాడగా, ఎంతో వినయంగా నా చేతులుపట్టుకొని, "అయ్యగారండి! నన్ను క్షమించండి" అని అన్నారు. అప్పటి నుండి నాకు మంచి స్నేహితుడై సంఘములో సహకరించాడు. ఇదియు దేవుని కార్యమే.

## అయ్యా! ఈ సారి కూడా మీకు కూతురేనండి.

గర్భవతిగా నున్న నా భార్యను సిస్టరమ్మ పరీక్షచేసి నాతో 'మిస్టర్. మార్కు! ఈసారి మీకు కూతురేనండీ' అని అన్నారు. అప్పటికి మాకు ఒక కూతురుండినది. అప్పుడు నేను "సిస్టర్ మాకు ఈసారి కూతురు కాదు. కుమారుడే!" అని అంటే – "వారు ఆశ్చర్యముతో నాకంటే మీకు ఎక్కువ తెలుసా?" నాకు మూప్పై సంవత్సరాలు అనుభవం ఉంది. మీకు తప్పక కూతురు, పేరు తయారుగా ఉంచుకొనండని అన్నారు.

ఆ సంవత్సరము డిసెంబర్ మాసములో మా తండ్రి గొంది అబ్రాహాము ప్రభువునందు నిద్రించిరి. ఈ సారి దేవుడు కుమారుని అనుగ్రహించును. ఆ బాలునికి మా తండ్రి పేరు అబ్రాహామని పేరు పెట్టవలె అంతేకాక పుట్టబోవు శిశువు జ్యేష్ఠుడు కాబట్టి ప్రభుసేవకు అర్పించ వలెనని మేము అనుకుంటిమి. మా నమ్మకము ప్రకారము దేవుడు మాకు కుమారుని అనుగ్రహించెను. ఆయనకు అబ్రాహామను పేరు పెట్టితిమి. అబ్రాహాము గవర్నమెంటు కాలేజిలో చదివేటప్పుడే "నాయనా నీవు జ్యేష్ఠ పుత్రుడవు కాబట్టి నిన్ను దేవునిసేవకు అప్పగింపవలెనని అనుకున్నాము ప్రభుసేవకు ఏనాడైన పిలుపువస్తే ప్రభు సేవలో ప్రవేశింప వలెనని" మా కోరిక. అయిన బలవంతము చేయము నీ ఇష్టమే. కాలేజి ముగింపు చేయకముందే మిలటిరిలో ''సివిల్'' క్లర్క్‌గా జబల్‌పూర్‌లో పనిదొరికింది. కొంతకాలమైన తర్వాత తాను బెంగుళూరు థియోలాజికల్ కాలేజిలో చేరుటకు అప్లికేషన్ బిషప్ సుమిత్ర తండ్రిగారి ద్వార పంపానని మాకు వ్రాశాడు. మేము చాల సంతోషించి, దేవునికి స్తోత్రములు చెల్లించాము. అక్కడ నాల్గు సంవత్సరాలు చదివి పట్టభద్రుడై రాయలసీమ డయాసిస్‌లో సేవ ప్రారంభించెను. 25-6-66 సంవత్సరమున గురువు పట్టాభిషేకము పొంది, ఆయాస్థలములలో సేవచేయుచు ప్రస్తుతము ఎ.సి.టి.సి. హైదరాబాదులో బర్సార్‌గను ట్యూటర్‌గను సేవ చేస్తున్నారు. మా కుమారుడు జి.టి. అబ్రాహాము గారు చాలమందికి పరిచితులు. మాకోరికను

సిద్ధింపచేసిన దేవునికి స్తోత్రము!

**33. సి.యస్.ఐ. - సి.యన్.ఐ. కమిషన్**

27-9-1947 తేదిన సుమారు 30 ఏండ్ల కృషి వలన ఏర్పడిన దక్షిణ ఇండియా సంఘములో నంద్యాల ఏరియాలో యస్.పి.జి. సంఘములలో విపరీతమైన, విషాదకరమైన, భయంకరమైన పరిస్థితులు ఏర్పడినవి. ఆ ఏరియాలోని చాలమంది గురువులు విద్యావంతులు, సంఘములను సి.యస్.ఐ.లో చేర్చము అని అలజడి రేపిరి అల్లర్లు, కలహములు, కోర్టుకేసులు ఆ ఏరియాను దుస్థితిలోనికి తెచ్చినవి. సి.యస్.ఐ. వారికి ప్రార్థనా మందిరములలోను, పాఠశాలలలోను హక్కు లేదని వారు వాదించిరి. సి.యస్.ఐ. లో చేరినవారు మాకు కూడ హక్కు ఉన్నదని వాదించిరి. ఇరువురి సంఘముల వారికి పోరాటము జరుగుచుండెను. ఇరు సంఘములవారిని అదుపులో ఉంచుటకు సి.యస్.ఐ. మాడరేటరు గారు సి.యన్.ఐ. మెట్రోపాలిటన్‌గారు పలుసార్లు కమిటీలు జరిపి దేవుని దయవలన ఇరువురికి సమ్మతమైన ఏర్పాట్లు చేసి ఈ రెండు సంఘములు ఒకే ఆలయములో వేరువేరు సమయములలో ఆరాధనలు జరుపుకోవచ్చునని నియమించిరి. అయినప్పటికి అక్కడక్కడ ఆస్తిపాస్తుల కొరకు తగవులు ఉండినవి.

ఒక సంవత్సరము తర్వాత పరిస్థితులు ఎట్లున్నవో చూచుటకు ముగ్గురు సి.యస్.ఐ. నుండి ఒక కమీషన్‌గా నంద్యాలకు వచ్చిరి. మెట్రోపాలిటన్ కమీషనర్ రెవరెండు వైల్డు దొరగారు నాకొరకు (జి.టి.మార్కు) కాకనూరికి ఒకరిని పంపి కమిషనర్ పిలుచుచున్నారని చెప్పగ నేను నంద్యాల వెళ్ళితిని. సంఘములో రెండు వర్గాలున్నను వారికి ఒకే ఆరాధన జరుపుటకు ఎట్లు సాధ్యమైనది అని అడిగిరి. కాకనూరు సంఘములో సంఘ ఉపాధ్యాయుడు యస్.పి.జి. కి చెందినవారు. నేను సి.యస్.ఐ.కి చెందినవాడను. మేము ఇరువురము ఒక ఏర్పాటు చేసికొంటిమి సంఘస్తులు గొర్రెల వంటివారు. సంఘములో తగవులు, అల్లరులు జరగకుండ మనము చూడవలెను. సాయంకాలపు ఆరాధనలు మీరే జరుపండి. ఆదివారము నేను ఉన్నప్పుడు ఆరాధనలు నేను జరిపింతును. మాకు అన్యోన్య స్నేహభావము సహవాసమున్నందువల్ల సంఘమునకు నచ్చచెప్పుకొని ఏలాటి తగవులు లేకుండ ఆరాధనలు జరుపుకుంటున్నాము. ఇదియు దేవుని పనియే. పండుగ సమయాలలో కూడ అందరు కలిసి పండుగ ఏర్పాటులు చేసికొనుచుంటిమి. పండుగల కానుకలు కూడ సమానమే అందువల్ల మాకేమి తొందరులు లేవు. కమిషన్‌వారు చాల సంతోషించి ఈ ఏరియా అంతటిలో కాకనూరులో మాత్రమే ఒకే ఆరాధన జరుగుచున్నదని సంతోషించిరి. దేవునికి స్తోత్రము.

(సమాప్తం)

---

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| శ్రీమతి కట్టా నాగేశ్వరి | హైదరాబాదు | 1600 |
| శ్రీ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ అబ్రహాము శామ్యూల్ శర్మ | పొన్నూరు | 1000 |
| శ్రీమతి శిరిష దేవిడ్ రాజు | ఖమ్మం | 1000 |
| శ్రీ ప్రసాద్ సి.ఐ.ఇ.యమ్. | విశాఖ | 600 |
| శ్రీ చేబ్రోలు సాల్మను రాజు | నర్సారావుపేట | 500 |
| అపో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| శ్రీ నిమ్మకంటి సుధీర్ | హైదరాబాదు | 500 |
| ప్రసన్న భారతి | ఒంగోలు | 500 |
| శ్రీ సి.ఎ. హ్యారి బెన్నీసన్ | బెంగుళూరు | 500 |
| డా॥ యమ్. ధివకర్ | యర్రగుంట్ల | 500 |
| రెవ.డా॥ రావూరి కృపారావు | బాపట్ల | 300 |
| రెవ. ప్రసన్న కుమార్ | చీరాల | 200 |
| శ్రీమతి హ్యాన్స్ రాజకుమారి | నర్సాపేట | 200 |
| శ్రీ రెవ. టెంటు శేకర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి యమ్. చంద్రకళ బోయోజు | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |

సీరియల్

# ప్రజాపతి బలియాగం

15

రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

**యేసు ప్రపంచ చరిత్రలోనున్నాడు.**

దేవుడు సృష్టినంతటిని ఏడు రోజులలో పూర్తి చేసియున్నాడు. ఈ ఏడు దినములను ఏమానవుడును మార్చలేరు.

యేసుక్రీస్తు ప్రభువు నిజముగా! 33 1/2 సం॥లు ఈ భూమిపై జీవించెను. ప్రతి దేశస్తులు క్యాలెండరును క్రీస్తు క్యాలెండరుననుసరించి క్రీ.పూ., క్రీ.శ. అని క్యాలెండరును తయారుచేసియున్నారు. ప్రపంచమంతటా క్రీస్తు జననం రెండు చెక్కలు చేసింది. ప్రపంచములోని ప్రతి వ్యక్తి (దేవుడు లేడు) అనే వారు సహా తేదిని వేసి నప్పుడల్లా క్రీస్తు వాస్తవ చారిత్రాత్మక పురుషుడని అప్రయత్నంగా ఒప్పుకొనుచున్నారు. క్రీస్తు శకమును ఎవరును మార్చలేరు. అద్భుతమైన అదృశ్యమైన శక్తి మంతుడు. అందరిని తన స్వాధీనంలో ఉంచుకొను చున్నాడు. ఎవరును సత్యమును తిరస్కరించలేరు కదా? ప్రభువు అన్నాడు “నేను భూమి మీద నుండి పైకెత్తబడి నప్పుడు” అందరిని ఆకర్షించుకుంటానన్నాడు. అందువల్లనే యేసు భూమికిని, ఆకాశమునకును మధ్య సిలువ వేయబడ్డాడు. **“ఓం శ్రీవినార్య శూల అరుదాయ నమః”** ఓ దేవా! నీవు మానుపై వ్రేలాడి శూలము వలె బలి అయినందులకు స్తుతించుచున్నాను.

**<u>యేసుప్రభువు యొక్క పునరుత్థానము</u>**

విశ్రాంతి దినము గడిచిపోయిన తరువాత ఆదివారమున తెల్లవారక మునుపే ముగ్గురు స్త్రీలు సమాధి చూడవచ్చిరి. ప్రభువు దూత పరలోకము నుండి దిగివచ్చి రాయి పొర్లించి దాని మీద కూర్చుండెను. మహా భూకంపము కలిగెను. ఆ దూత స్వరూపము మెరుపువలె నుండెను. అతని వస్త్రములు హిమమంత తెల్లగా నుండెను. అతనికి భయపడుటవలన కావలివారు వణికి చచ్చినవారివలె పడియుండిరి. ఆయన ఇక్కడలేడు తాను చెప్పినట్లే ఆయన లేచియున్నాడు. రండి ప్రభువునుంచిన స్థలము చూచి త్వరగా వెళ్ళి ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి. **మత్తయి 28:6-7.**

అందుకతడు కలవరపడి సిలువ వేయబడిన నజరేయుడగు యేసును మీరు వెదుకుచున్నారు. ఆయన లేచియున్నాడు ఇక్కడలేడు మీరు ఆయన ఉంచిన స్థలము చూడుడి. **మార్కు 16:16.** ఆదివారము సాయంకాలమున శిష్యులు భయపడి తాము కూడియున్న ఇంటి తలుపులు మూసుకొనియుండగా యేసు వచ్చి మధ్యను నిలిచి మీకు సమాధానము కలుగును గాక! అని వారితో చెప్పెను. **యోహాను 20:19.** దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు నమ్మకముంచు ప్రతివాడును నశింపక (నరకమున బడక) నిత్యజీవము (మోక్షము) పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. **యోహాను 3:16.**

మనము ఆయన ద్వారా జీవించునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. మనము దేవుని ప్రేమించితిమని కాదు. తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమైయుండుటకు తన కుమారుని పంపెను. ఇందులో ప్రేమ ఉన్నది. **1యోహాను 4:9,10.**

**<u>యేసు పాపము లేనివాడు</u> -**

**“నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును అని యేసు సవాలు చేసెను” యోహాను 8:46.**

గవర్నరైన పొంతిపిలాతు తన తీర్పులో ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని అనెను. **మత్తయి 27:24.**

“ఈయన నిజముగా నీతిమంతుడైయుండెను” **లూకా 23:47,** నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే శతాధిపతి పలికెను. **మార్కు 15:39.**

ఈయన ఏ తప్పితమును చేయలేదు అని సిలువనున్న దొంగ పలికెను. **లూకా 23:41.**

సీమోను పేతురు "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను" **మత్తయి 16:16.**

బాప్తీస్మమిచ్చు యోహాను యేసునుద్దేశించి ఇట్లనెను. ఆయన దేవుని కుమారుడని తెలుసుకొని సాక్ష్యమిచ్చితిని. **యోహాను 1:34.**

గాయత్రి మంత్రములో వర్ణింపబడిన దేవుని - పరిశుద్ధ గ్రంథములోని పాత నిబంధనలో "యెహోవా" గాను, నూతన నిబంధనలో "యేసు క్రీస్తు" గాను చూచుచున్నాము. మన వేదములలోను, గాయత్రీ మంత్రములోను, బైబిలులో వర్ణింపబడిన పేరు లేని దేవుని గుణములన్నియు యేసుక్రీస్తు నందున్నవి. యేసు అంటే ఇది పేరు గాదు. రక్షకుడు అని అర్థము.

1. ఆయన అవతార మూర్తి.
2. ఆయన దేవుని కుమారుడు.
3. ఆయన మనుష్య కుమారుడు.
4. ఆయన నిత్యుడగు తండ్రి.
5. ఆయన సర్వశక్తి గల దేవుడు.
6. ఆయన వాక్కు (ఓం)
7. ఆయన పాపము లేనివాడు.
8. ఆయన పాపము చేయలేదు.
9. ఆయన పాపము ఎరుగనివాడు.
10. ఆయన మహాయజ్ఞ మాయెను.
11. ఆయన మార్గము.
12. ఆయన సత్యము.
13. ఆయన జీవము (మృత్యుంజయుడైనాడు)
14. ఆయన వెలుగు.
15. ఆయన కన్యకకు జన్మించెను.
16. ఆయన పశువులశాలలో జన్మించెను.

ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఈయబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము (యేసునామమున) అని స్పష్టీకరింపబడెను. **అపో.కా. 4:12.**

యేసుక్రీస్తు మరణము ఆశ్చర్యకరమైనది ఎందుకనగా ఇది ప్రమాదవశాత్తు జరిగినది గాక! ఉద్దేశ పూర్వకమైనది. భూమి పునాది వేయబడకముందే ఏర్పాటు చేయబడినది. దేవుని చేత అభిషేకింపబడి నిర్ణయింపబడినది. పరిశుద్ధమైన మహాయజ్ఞముగా పాప ప్రాయశ్చిత్తార్థమైనది. సంస్కృతములలో మన వేదములలోను పరిశుద్ధ బైబిలు గ్రంథములోను వర్ణించిన ప్రవచనములను నెరవేర్చిన దియునైయున్నది.

**"యేసుప్రభువు తన్నుతాను శిష్యులకు ప్రత్యక్ష" పరచుకొనుట**

అప్పుడాయన నా చేతులను, నా పాదములను చూడుడి. నన్ను పట్టి చూడుడి. నాకున్నట్లుగా మీరు చూచుచున్న ఎముకలును, మాంసమును భూతము కుండదని చెప్పి తన చేతులను, పాదములను వారికి చూపెను. **లూకా 24:38 - 40.**

అదే మనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొంది, సమాధిచేయబడెను. లేఖనముల ప్రాకారము మూడవదినమున లేపబడెను. **1కోరింథి 15:3.**

**<u>యేసుప్రభువు తన శిష్యులకు మీరు సర్వలోకమునకు వెళ్ళి సమస్త జనులకు సువార్త ప్రకటించుడని ఆజ్ఞ ఇచ్చుట.</u>**

యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారము ఈయబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు నేను మీకు యేయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా నున్నానని వారితో చెప్పెను. మత్తయి **28:16-20.**

**(సశేషం)**

# మద్రాసు నుండి నెల్లూరు

భారతదేశములో తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేకంగా రాష్ట్రము లేనప్పుడు, తెలుగువారు మద్రాసు రాష్ట్రవాసులుగానే చలామణి అయ్యారు.

మొదటిసారిగా క్రీ.పూ. 17వ దశాబ్దంలో రోమన్ కథలిక్‌వారు అనంతపురం జిల్లా "ముదిగుబ్బ" కృష్ణాపురం నుండి ప్రకాశంజిల్లా చినఆరికట్ల వరకు క్రీస్తును ప్రకటించినట్లు నిదర్శనములు ఉన్నవి.

తరువాత లండన్ మిషన్‌వారు చాల కొద్దిగా సేవ ప్రారంభించారు. కేరళలోని ట్రావాన్కూరుకు ఇద్దరు మిషనరీలను 1805లో పంపించారు. వారు కొద్ది కాలం సేవ చేసి వెళ్ళిపోయారు.

తరువాత – అమెరికాలో 1835 సంవత్సరములో బ్రౌన్ యూనివర్సిటీలో ఆమోస్ కట్టడ అనే మిషనరి ప్రసంగిస్తూ, "తెలుగు" అనే బాష మాట్లాడే వారికి తెలుగు దేశంలో యేసు, అనే పేరు వినబడలేదని చెప్పారు. ఇంగ్లాడులోని బాప్టిస్టు బోర్డు వారు రెవ. సామ్యేల్ యస్.డే. గారిని రెవ. ఇ.యల్. అబ్బాట్ గారిని 1835 – సెప్టెంబరు – 20 తేదిన తెలుగు వారికి మిషనరీలుగా ఏర్పరిచారు. "లావరీ" అనే ఓడలో 22 సెప్టెంబరు 1835న బోస్టన్‌లో ప్రయాణము ప్రారంభించి ఫిబ్రవరి 5 – 1836న కలకత్తా చేరారు.

అయితే అబ్బాట్ గారిని బర్మాదేశమునకు మిషనరీగా పంపించారు. "డే" దొర ఒక్కడే కలకత్తానుండి మార్చి–7–1836న విశాఖపట్నం వచ్చాడు. అక్కడే తెలుగు భాష నేర్చుకొని, సరిగ్గా ఒక సంవత్సరము గడిచినప్పుడు మార్చి–7–1837 తన కార్యాలయమును మద్రాసుకు మార్చి మద్రాసులో మూడు సంవత్సరాలు ఇంగ్లీషులోను, తెలుగులోను ప్రసంగాలు చేసాడు.

ఆగష్టు–4–1838లో ఇంగ్లీషు బాప్టిస్టు చర్చిని ఆయన ప్రారంభించారు. ఈలోపల ఆయన తెలుగు దేశమంతా పరిశోధించారు. నెల్లూరు నుండి విశాఖపట్నం వరకు 600 కీలోమీటర్ల మధ్యలో ఒక్క క్రైస్తవ మిషనరీకూడ నివశించలేదు. మద్రాసులో మూడు సంవత్సరములు ఇంగ్లీషు సేవ చేసినను ఏమంత జయకరముగా అనిపించ లేదు. తను తెలుగు వారి కొరకు భారతదేశము వచ్చాడు. కనుక తెలుగు వారి మధ్యలో నివశించాలని భావించాడు.

ఫిబ్రవరి–9–1840లో తాను తన పనిని నెల్లూరుకు బదిలీ చేస్తున్నట్లు చెప్పాడు. మద్రాసు నుండి నెల్లూరుకు184 కిలోమీటర్ల దూరం. ప్రయాణం బహు కష్టతరమైనది. చిన్న పిల్లలతో కుటుంబ ప్రయాణం భయంకరము. రైలుకాని, బస్సుకాని అప్పట్లో లేవు. సరి అయిన రహదారి కూడ లేదు. బండ్ల బాట మాత్రమే.

రెండు రకాల ప్రయాణం అందుబాటులో ఉంది. నెల్లూరు ,ఒంగోలు మీదుగా మద్రాసును, సికింద్రబాదును కలిపే గ్రాండు ట్రంకురోడ్డు మీద ప్రయాణం మొదటిది. ఆరు రెండెడ్లబండ్ల మీద ప్రయాణం. ఆరు రాత్రులు ప్రయాణం. పగలు దారి పొడవున ఉన్న గెస్టహౌస్‌లలో ప్రయాణికులకు, ఎద్దులకు ఎండదెబ్బ తగులకుండా విశ్రాంతి తీసుకోవాలి.

అయితే 'డే' గారు కోరుకున్న ప్రయాణం. మద్రాసు నుండి సూళ్ళూరుపేట వరకు ఉన్న కాలువలో నాటు పడవల మీద ప్రయాణం. (ఆ కాలువనే 1876లో కరువు కాలములో మచిలిపట్నం వరకు పొడిగించారు. ఆ కాలువకు ఇంగ్లండు దేశపు రాజమందిరము పేరు **బకింగ్‌హోమ్** అనే పేరు పెట్టారు.) "డే దొర" రెండు నాటు పడవలను కుదుర్చుకొని సాయంకాలము ప్రయాణము ప్రారంభించి, రెండు రాత్రులు ఒక పగలు ప్రయాణించారు. అంత వరకే కొంచెం సుఖమైన ప్రయాణం.

సూళ్ళూరు పేట నుండి నెల్లూరు 90 కిలోమీటర్లు రహదారి బాగుండదు. "డే" గారు ఆయన భార్యకు, ఇద్దరు పిల్లలుకు పల్లకి ఏర్పాటు చేయించాడు. ఆయన ఆయాకు ఒక "డోలీ" మిగిలిన వారికి ఎడ్లబండ్లు ఏర్పాటు చేయించాడు. అలా రెండు రాత్రులు, ఒక పగలు ప్రయాణించి తెలుగువారి కొరకు నెల్లూరు చేరా**(ద్విమాష్టం)**

## సాక్ష్యము 150 రూపాయలు చూపించిన దేవుడు 7

**సువార్త కేరి, కావలి**

ఒకసారి మా తమ్ముడు బాబు కదిరి నుండి, కావలికి 2000 కావాలంటూ నా దగ్గరకు వచ్చాడు. అవి నెలాఖరు రోజులు. నా చేతిలో అంత డబ్బు లేదు. మా విధిలో మాలపల్లిలో పెద్దమాల యల్లమందయ్య గారని ఉన్నారు. ఆ వీధికి వెళ్ళిన క్రొత్తలో ఆయనే స్కూల్ దగ్గరకు వచ్చి, నన్ను చూచి, వాళ్ళ ఇంటికి తీసుకెళ్ళి వాళ్ళ ఇంట్లో ఒక రూమిచ్చి వాళ్ళ సొంతబిడ్డలా చూచుకున్నారు. ఆ కుటుంబంతో బాగా పరిచయం. నేను ఆ ఊర్లోనే మంచి ఇల్లు కట్టుకున్నాను. వారిని నేను మర్చిపోలేదు. తమ్ముడు కదిరి నుండి వచ్చాడు. డబ్బులు 2000 చాలా అవసరమట అని చెప్పగానే పైపులు కొనడానికి ఎత్తిపెట్టిన డబ్బులు ఇచ్చి పంపాను. తమ్ముడు వెళ్ళిపోయాడు.

నాకు జీతం రావడానికి ఇంకా నాలుగు రోజులు ఉంది. ఈ లోపల వాళ్ళకు డబ్బులు అవసరమై 'పైపులు వేయడానికి మనుష్యులు వచ్చారు' అని తొందరచేయడం ప్రారంభించారు. నాకు ఏమి చేయడానికి పాలుపోలేదు. ప్రార్థన చేసుకుంటున్నాను. ఆలోచిస్తున్నాను. ఆ దినం శుక్రువారం ధనరాజు పాస్టరుగారు, వారి భార్య శ్యామలమ్మ మా ఇంటికి వచ్చారు. మేము ముగ్గరం సేవకు వెళ్ళేవాళ్ళం. నేను దిగులుగా కూర్చున్నాను. 'మేడమ్! మీరు ఏదో అవసరతలో ఉన్నట్టున్నారు' అని పాస్టరుగారు అడిగారు. అన్నీ వివరంగా వాళ్ళకు చెప్పాను.

అంతా విన్న పాస్టరుగారు 'అమ్మా! మా బావమరిది పెండ్లికి 2000రూ. ఇస్తానన్నాను. ప్రస్తుతం నా దగ్గర 1,900రూ. ఉన్నాయి. అవి కావాలంటే రేపు తెచ్చి ఇస్తాను' అన్నారు. 'ఇవ్వండి సార్! జీతం రాగానే మీకు ఇస్తాను' అని చెప్పాను. ఆ పాస్టరుగారు రుద్రకోట వెళ్ళి శనివారం ఉదయం డబ్బు తెచ్చి ఇచ్చారు. నా పర్సులో 150 ఉన్నాయి. దానిలో నుండి 100 తీసి ఈ డబ్బులో కలిపి, యల్లమందయ్య వాళ్ళకు ఇవ్వడానికి సిద్ధమౌతున్నాను. ఇంతలో మొగిలిగండాల శ్రీనివాసులు అనే అబ్బాయి పరుగు పరుగున రొప్పుతూ వచ్చి 'అయ్యవారమ్మా! మా అమ్మకు మూడు రోజుల నుండి జ్వరంగా ఉంది. ఊళ్ళో డాక్టరుగారి దగ్గరకు సైకిల్ మీద

**తరువాయి భాగం19వ పేజీలో**



### ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్స్ట్) పరిచర్య

ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్స్ట్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో

**9 9 5 9 9 4 9 9 8 4**

నెంబరును సంప్రదించగలరు.

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

కుర్చీ చెప్పిన చర్చీ కథలు. 7

# తప్పిపోయిన తండ్రి

ఆ రోజు ఆదివారం. ఉదయాన్నే "ఇది విన్నారా?" అంటూ మా ఇంటికి పరుగున వచ్చారు మా పక్కింట్లో ఉంటున్న హిందీ మాస్టారు ఖాదర్.

అప్పుడే తీరుబడిగా పేపర్ చూస్తూ ఉన్న నేను తలెత్తి చూసి ఖాదర్ మాస్టారుని లోపలికి ఆహ్వానించాను. ఆందోళన, వేదన, కోపం మిళితమైన స్వరంలో ఆయన చెప్పిన విషయం విన్నాక నా తల కొట్టేసినట్లైంది.

స్థూలంగా విషయం ఏమిటంటే ఆ ఊర్లోని ఒకానొక ప్రార్థనామందిరం పెద్దగారు కొత్తగా మందిరానికి వస్తున్న ఓ ముస్లిం అమ్మాయిని లేవదీసుకుని ఎటో వెళ్ళిపోయాడు. ఆయనగారు గతంలో సహోదరిలతో అభ్యంతరకరంగా వ్యవహరిస్తుండడంతోనే బదిలీపై ఇక్కడికి రావటం జరిగింది. ఇప్పుడిక్కడ జరిగిన ఈ వ్యవహారం ఏ రంగు పులుముకుంటుందో, ఎన్ని గొడవలకు దారి తీస్తుందో అనుకుంటూ వచ్చిన మిత్రుణ్ణి అనునయించి "టీ" ఇచ్చి సాగనంపేసరికి సరిగ్గా చర్చికి వెళ్ళే సమయమైంది.

నాకు తెలిసి ఆ మధ్య ఓ సంఘటన జరిగింది. మందిరంలోనే ఉండి ఆ పని, ఈ పనీ చేసే ఓ అనాథ బాలికపై మందిరం పెద్ద అత్యాచారం జరుపబోగా! ఆ అమ్మాయి కేకలు విని పరుగెత్తుకొచ్చిన సంఘస్థులు ఆ పెద్దగారి ఘనకార్యాన్ని నిలదీస్తే సిగ్గుతో బిక్కచచ్చిపోయి "క్షమించండి! ఆ క్షణంలో నన్ను లూసిఫర్ ఆవహించాడు. నేనేం చేయబోయానో నాకే తెలీదు" అన్నాడట. బుగ్గలు, కాళ్ళు, చేతులు రక్కబడిన ఆ అమ్మాయిని హాస్పిటల్లో చేర్పించారు. ఛీ...ఛీ ఇలాంటి వాళ్ళ వల్ల దేవుని నామానికెంత అవమానం! మనసు పరిపరివిధాలుగా కొట్టుకొనిపోతూ ఉండగా శ్రీమతిని, పిల్లల్ని వెంటబెట్టుకుని చర్చి ప్రాంగణం చేరుకున్నాను.

▪ ▪ ▪

గతవారమే చక్కగా రిపేర్ చేయబడిన నా చెక్క కుర్చీ నాకోసం ఎదురుచూస్తూ ఉంది. వెళ్ళి కూర్చున్నాను.

"హలో మిత్రమా! ఏమిటి అలా ఉన్నావు?" కుశల ప్రశ్నతో పాటు నా ధోరణిని గమనించింది కుర్చీ.

ఈరోజు ఉదయం మా పక్కింటి ఖాదర్ మాస్టారు తెచ్చిన కబురు సవిస్తరంగా కుర్చీతో వివరించాను.

అవును మిత్రమా! ఇలాంటి ప్రబుద్ధులు కూడా ఉన్నారు. అసలు కాపరిత్వాన్ని ఏదో బతుకుదెరువు ఉద్యోగంగా భావించి, వ్యవహరించే వ్యక్తులూ ఉన్నారు. ఈరోజు నీకు ఓ "తప్పిపోయిన తండ్రి కథ చెబుతా! విను" అంది కుర్చీ.

అంత దాకా అదోలా ఉన్న నేను కుతూహలంతో "తప్పిపోయిన తండ్రా!" అన్నాను.

"అవును! తప్పిపోయి తండ్రే!" అంటూ మొదలు పెట్టింది కుర్చీ.

ఆ ఊర్లో అదొక చర్చి. చర్చి కాంపౌండ్‌లోనే ఒక కాన్వెంటు, ఆ కాన్వెంటు వెనుక ఓ చిన్న స్కూలు. ఆ చర్చికి ఒక గురువు ఉండేవాడు. ఆ గురువునే వాళ్ళు పాదిరి అంటూ ఉంటారు. ఆ పాదిరి ఓ నడి వయస్కుడు, అగ్ర కులస్థుడు. చర్చి కాంపౌండ్‌లో ఉన్న కాన్వెంటు స్కూలుకు ఆయనే కరెస్పాండెంటూ, అధికారి కూడా. అలా ఉండగా ఆ కాన్వెంటులో పనిచేస్తున్న ఓ ఉద్యోగినితో ఫాదిరి సంబంధం పెట్టుకున్నాడు. ఆవిడ ఎప్పుడు బడితే అప్పుడు పాదిరి ఇంటికి పరుగుపెట్టడం, ఈయనగారు అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా కాంపౌండ్‌లోనే ఉపాధ్యాయినిలకిచ్చిన మకాం లోనికి చేరిపోవడం అలా జరిగిపోతూ ఉండేది.

అయితే ఒక రోజు అర్ధరాత్రి తప్పత్రాగి వచ్చిన పాదిరిగారు ఒక గదిలోనికి చొరబడబోయి ఎవరో గది తలుపు తట్టడంతో పరిస్థితి తారుమారైంది. భయపడిపోయిన ఉద్యోగినులు బజార్లోకి పరుగెత్తారు. ఎంతోకాలంగా

సాగుతున్న వ్యవహారం ఉళ్ళో తెలిసిపోయింది. అంతే! రోడ్డునే చాకిరేవు చేసి ఆ పాదిరిని ఉతికి ఆరేశారు ఉళ్ళో జనం. కొన్నాళ్ళు కాన్వెంటు మూతపడింది. ఆ పాదిరిని తొలగించి, మరో పాదిరిని నియమిస్తారేమో! అని అందరు అనుకున్నారు. కాని అలా జరగలేదు.

ఈ దుష్టపాదిరి వెళ్ళి అధిష్టానికి మొరపెట్టు కున్నాడు. కాళ్ళా వేళ్ళా పడ్డాడు. అక్కడున్న బిషప్ ఈ మహానుభావుడి కులస్థుడే గనుక ఆ కులాభిమానం పనిచేసి దుష్ట పాదిరికి పదవి పదిలమైంది. అదే ఊరు ఖాయమైంది. నిస్సిగ్గుగా అక్కడే కొలువైన ఆ ప్రబుద్ధుణ్ణి చూసి, నోటిమీద వేలు వేసుకోవడం మాత్రం జనం వంతు అయ్యింది.

ఊళ్ళో వాళ్ళ బెదిరింపులకు జడిసి కాన్వెంటు ఉద్యోగిని మాత్రం ఎటో ఉడాయించింది. అదొక్కటే ఊరడింపుగా! మిగిలింది. ఇక ఈపాదిరి ఉన్నాడు చూశావూ! ఒక్క పేరుకు మాత్రమే సర్వపరిత్యాగి. వాళ్ళ చుట్టపక్కాలకు ఆ చర్చి, కాన్వెంటు వాటిఆవరణ ఓ వేసవి విడిది, ఇష్టారాజ్యం.

సంసారి తన ఒక్క కుటుంబాన్ని పోషించుకోడానికి సతమతమౌతున్న ఈ రోజుల్లో ఈ పాదిరి ఖర్చు పది కుటుంబాలు పెట్టె ఖర్చు.

వంది మాగధులకు, బంధు మిత్రులకు, చర్చి, కాన్వెంట్ల రాబడిని ధారాదత్తం చేస్తుంటాడు. కాంపౌండ్‌లో ఉండే హాస్టల్ పిల్లలతో మందుసీసాలు, సిగరెట్లు, బిరియాని పోట్లాలు తెప్పించుకోవడం మస్తు ఖుషీ చేయడం ఏళ్ళు నిండిన పాదిరికి నిత్యకృత్యాలు. తన సంఘపు పరిధిలోని పేదసాదలకు పంపిణీ కోసం పై నుండి వచ్చే వంటనూనెలు తదితరాలు చేరవలసిన ఇళ్ళకు చేరిపోతూ ఉంటాయి. అడిగేనాథుడు లేడు. అడిగినా పట్టించుకునే దిక్కులేదు.

అదేమో! గాని మిత్రమా! కొందరు పాదిర్లు యధేచ్ఛగా సిగరెట్లు కాలుస్తుంటారు. గుట్కాలు నమిలే స్తుంటారు. లేకపోతె తమలపాకు కిళ్ళీల్లో కలిపి నమిలేస్తుంటారు. పేకాటల్లో వినోదిస్తుంటారు. మందుసీసాలు ఖాళీ చేస్తుంటారు. ఇదేమిటని ప్రశ్నిస్తే "భలేవారండీ! ఇందులో ఏముంది? ఇవి జస్ట్ హాబిట్స్!" (అలవాట్లు) అంటూ తేలగొట్టేసుంటారు. ఛీ! వీళ్ళకు ప్రభువు సంస్కారపు ద్రాక్షరసానికి బజారు మద్యానికి తేడా తెలీదు. వీళ్ళా! పాదిర్లు.! వీళ్ళ పాదిరిత్వాల్లో సంఘాలు మట్టిగొట్టుకు పోతున్నాయి. పాదిర్లు! కొందరు క్షమా, కనికరం లేని రాతి గుండెలు! మంచి మానవత్వం ఆదర్శంలేని తప్పిపోయిన తండ్రులు. గొర్రెతోలు కప్పుకున్న ఇలాంటి తోడేళ్ళను మంద నుండి తోలివేయాలి.

అలనాడు యెరూషలేము దేవాలయంలో క్రయ విక్రయాలు చేసే అక్రమకారుల్ని కొరడాతో ఝుళిపిస్తూ యేసుప్రభువు పారద్రోలినట్టు, దేవాలయాల్ని వ్యాపార, వ్యభిచార కేంద్రాలుగా, దొంగల గుహలుగా మార్చే ఈ వెలుగుదూతల వేషగాళ్ళను, దొంగజపం కొంగలను తక్షణం తరిమెయ్యాలి. సంఘాల్ని దేవుని బిడ్డలే రక్షించుకోవాలి అంది కుర్చీ.

"సరే గాని ఆ పాదిరి అక్కడే కొనసాగుతున్నాడా ఏం" ప్రశ్నించాను.

"నిక్షేపంగా! తన పదవీ విరమణ వయస్సు దాటిపోయినా అధిష్టానాన్ని పొడిగింపుకోరుతూ" అక్కడే తిష్టవేశాడు.

"ఎందుకట!" అని అడిగాను.

కారణమేమిటంటే అతగాడికో అన్న కొడుకు ఉన్నాడట. ఆ కుర్రాడు పాస్టరు తర్ఫీదు పూర్తి చేసుకో బోతున్నాడు. ఆ కుర్రాణ్ణి అదే సంఘానికి పాదిరిగా నియమింపజేసుకుని అక్కడే మరణపర్యంతం ఖుషీగా బతకాలని ఈయన తాపత్రయం" అని చెప్పింది కుర్చీ.

"దేవుడే అలాంటి సంఘాల్ని విచారించుగాక. రక్షించుగాక !" అన్నాను విచారిస్తూ. అంతలో చర్చిలో ప్రారంభకీర్తన మొదలైంది. కుర్చీతో నా సంభాషణ ముగించి కీర్తనతో శృతి కలిపాను.

(సమాప్తం)

# ఫాదర్ హెయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

హెయ్యరు తన సహచరునితో "మీరు చాలా కష్టమైన కార్యమును నిర్వహించుటకు వచ్చారు. ఇక్కడ కోత విస్తారముగా! ఉన్నది. కాని పనివారు కొద్దిమందియే. నాకు 50 సంవత్సరములు నిండినవి. ఈ క్రొత్త పరిసర పరిస్థితులకు అలవాటు పడటం కొంచెము కష్టముగానే ఉన్నది. నా పరిస్థితి ఎక్కుపెట్టిన విల్లువలె ఉన్నది. అయితే ఈ ప్రజల మధ్య పరిచర్య చేయుటకు నాకెట్టి విచారము లేదని చెప్పెను. అందుకు తన తిమోతి, "మంచిది, తండ్రిగారు, ప్రభువునందు మీ ప్రయాస వ్యర్థము కాలేదు. మీరు రెండు సంవత్సరములలో జరిగించిన సేవ క్రొత్తగా వచ్చిన నాకు ఆశ్చర్యమును కలిగిస్తుందని" జవాబిచ్చాడు. హెయ్యరుగారు వచ్చి మూడు సంవత్సరములైనది. ఈ ఉష్ణదేశములో దేవుడు ఆయన ఆరోగ్యమును కాపాడు చున్నందులకు దేవునికి స్తోత్రములు. కనుక ఆయన అదృష్టవంతుడు. తనను కాపాడి అభివృద్ధిపరచిన దేవుడు తన యవ్వనస్నేహితుడైన గన్ గారిని కూడా అభివృద్ధి పరుస్తాడని హితవు పలికాడు హెయ్యరుగారు.

అది యిట్లుండగా దేవుడు వాలెట్ అను మరియొక మిషనరీని (1844) గుంటూరుకు పంపిచాడు. ఆయన ఉత్తర జర్మనీ సొసైటీవారిచే పంపబడినాడు. ఈ విధముగా రెండు సంవత్సరములలో అయిదుగురు మిషనరీలు గుంటూరు పట్టణమునకు వచ్చుట దేవుని ఆశ్చర్యకార్యమే. వాలెట్ గారికి తెలుగు నేర్పించాడు హెయ్యరు. వీరిరువురు కలసి 1844లో మొదటిసారి పల్నాడు ప్రాంతమునకు వెళ్ళిరి. పోలెపల్లికి చెందిన మాలపాటి జాన్ సువార్త వినుటయందు ఆసక్తి చూపించినాడు. ఈ విషయము తెలిసికొనిన కలెక్టరు స్టోక్స్‌గారు వారి పర్యటన కొరకు ఒక ఎద్దులబండిని, ఒక గుఱ్ఱమును పంపించారు. ప్రతి అవసరములోను కలెక్టరుగారు హెయ్యరును ఏ విధముగా ఆదుకుంటున్నారో చూడండి. వీరు పేరేచర్ల, పిడుగురాళ్ళ మీదుగా ప్రయాణించి గురజాల చేరారు. గురజాలలో సువార్తకు సంబంధించిన పుస్తకములు, కరపత్రములు పంచుచుండగా అచ్చట మత చాంధసులైన బ్రాహ్మణులు కొందరు వీరిని ఆటంకపరిచిరి. వారిరువురి మధ్య జరిగిన తర్కములో బ్రాహ్మణులు తమ తొందరపాటును ఒప్పుకున్నారు. సువార్త ప్రచారమునకున్న ఆటంకము తొలగినది. ఈ సంఘటన క్రైస్తవులు కాగోరు దళితులకు కొంత ధైర్యమును కలిగించినది. అచ్చటనుండి మిషనరీ లిద్దరు రెంటచింతల వెళ్ళి, రోమన్ కథోలిక్ ఫాదర్స్‌ను కలుసుకొన్నారు. ఆ ప్రాంతమంతటిలో సుమారు ఇరువది దినములు పర్యటించి, సువార్తను ప్రకటించారు. పోలె పల్లిలోని మాలపాటి జాన్‌నకు హెయ్యరు కొన్ని కరపత్రములు, పుస్తకములు పంపిణీ కొరకు ఇచ్చెను. అనంతరం వారిరువురు గుంటూరు పట్టణమునకు తిరిగి వచ్చారు.

హెయ్యరుగారి కోరిక మేరకు 1845లో వాలెట్‌గారు రాజమండ్రి వెళ్ళి అచ్చట ఉత్తర జర్మనీ సొసైటీ వారి మొదటి స్థావరమును స్థాపించారు. కొన్ని దినముల తర్వాత వాలెట్ గుంటూరు తిరిగి వచ్చి హెయ్యరు గారిని చేరినాడు.

కలెక్టరు స్టోక్స్‌గారు గుంటూరు పట్టణమందుగల చింతపల్లి రాణి జమిందారు భూమిని కొంత హెయ్యరు నివాసస్థలమునకు మంజూరు చేశారు. ఈ కాంపౌండులో మొదటి మిషనరీ ఇల్లు (బంగళా) కట్టబడినది. క్రీ॥శ॥ జనవరి 30.1844న ఆ బంగళాను ప్రతిష్ఠించుట జరిగినది. అది బడి, గుడి, హెయ్యరు బసగాను ఉపయోగించబడింది. గృహ ప్రతిష్టకార్యక్రమములో హెయ్యరు, గన్, వాలెట్ గార్లు పాల్గొనిరి. హెయ్యరు 84వ సంకీర్తన పై ప్రసంగించెను. ఇదియే నేటి గన్ బంగళా. స్త్రీలు చదువుకొనుటకు సమాజము అంగీకరించని ఆ దినములలోనే 26 మంది బాలికలతో ఒక బాలికల పాఠశాల స్థాపింపబడెను. హెయ్యరు గారి సేవ ద్వారా 1845 లో 18 మంది పెద్దలకు

ఆరుగురు పిల్లలకు బాప్తీస్మమిచ్చుట జరిగినది. అంత మాత్రమే కాదు ఎన్నో రకములైన సాంఘిక సవాళ్ళను కూడా ఎదుర్కొన్నారు. దేవునికి స్తోత్రము. బైబిల్ సొసైటీ వారు పంపించిన బైబిలులు, సువార్తలు, కరపత్రములు పంచి పెట్టారు. హయ్యరు బోధించినప్పుడు వినుటకు ఇష్టపడని కొందరు కరపత్రములు చదువుట ద్వారా యేసుప్రభుని తెలిసికొనుటకు అవకాశాలు కలిగినవి. అందుకే అంటారు ఏది ఏమైనా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగములలో శతాబ్దముల తరబడి ఉన్నత వర్గములవారి చేత అణగద్రొక్కబడి, కట్టుబానిసలుగా దుర్భరజీవితములను గడుపుచున్న బడుగులు లేక దళితలు ఒక్కసారిగా ఆ దాస్య శృంఖలాలనుండి విడుదల పొందవలెనని ఆశించారు. హిందూ సమాజములోని బానిస బ్రతుకులకంటే మానవత్వము దయ, ప్రేమ చూపించుచు, నిజమైన దేవుని చూపించే మిషనరీల వైపు మొగ్గుచూపించారు. మిషనరీలు చూపించే ఆదరణ, ప్రేమ, సమానత్వము వారిని క్రైస్తవ మతమును అంగీకరింపజేసింది. ఇది స్వచ్ఛందంగా జరిగినదే కాని, బలవంతం కాదు.

### 5. మొదటిసారి అమెరికాకు తిరిగి వెళ్ళుట (1846)

ఆంధ్రదేశములో సేవచేయుటకు తగిన ధన సహాయము అమెరికా నుండి రాలేదు. సువార్త సేవను నిలిపివేయడం భావ్యముకాదు. కొనసాగించవలయునంటే తగినంత ధనము అవసరము. కనుక అమెరికా వెళ్ళి, అక్కడ సంఘములకు ఇక్కడ జరుగుచున్న సేవను తెలియచేయుట ద్వారా వారిని ప్రోత్సాహపరచవచ్చుననియు, కొంత ధనమును సమకూర్చుకొనవచ్చుననే తలంపు కూడ కలదు. కనుక హయ్యరు అమెరికాలోని మిషనరీ సొసైటీ వారికి జూలై 6, 1844లో లేఖ వ్రాసాడు. తల్లిని కోల్పోయిన తన బిడ్డలను కూడ చూడవచ్చునని, వారితో కొన్నిదినములు గడుపవచ్చునని ఆశించాడు. ఏ తండ్రి చేయలేని త్యాగం చేశాడు. అయితే మిషనరీ సొసైటీ వారు హయ్యరును అమెరికా రావద్దని జవాబు వ్రాశారు. వారి ఉత్తరము తనకు చేరకముందే హయ్యరు అమెరికాకు బయలుదేరినాడు. సంఘముయొక్క పనియావత్తు గన్‌గారికి అప్పగించి వెళ్ళాడు. ఒక రకముగా ఇది సాహసమే. అయినా దేవునిపై భారమువేసి ప్రయాణము సాగించాడు. (1) అమెరికా నుండి తగినంత ప్రోత్సాహము లభించకపోవుట. (2) పిల్లల మీద బెంగ. (3) పనిలో విశ్రాంతి లేకపోవుట – ముఖ్య కారణములు.

మిషనరీ సొసైటీ వారి అనుమతి పొందకుండానే 1846 ఆగష్టులో అమెరికాలోని న్యూయార్కు చేరాడు హయ్యరు. కనుక ఆయన సంఘములలోనే గాని, సభలలోనే గాని ప్రసంగించడానికి అనుమతింపబడలేదు. అయితే జనరల్ సినడు వారు మాత్రము ఆయనను స్వదేశీ మిషనరీగా ఆహ్వానించి, బాల్టిమోర్‌లో పనిచేయుటకు ఏర్పాటుచేశారు. దేవుని క్రియలు ఆశ్చర్యకరములు. బాలిటమోర్ చేరిన హయ్యరు తన 54వ ఏట (1847) వైద్య విద్యను కొనసాగించి యం.డి.డిగ్రీని పొందాడు. మిషనరీ సొసైటీ యొక్క పదియవ వార్షికోత్సవమునకు హయ్యరు ప్రధాన ఉపదేశకునిగా పిలువబడెను. తన ఉపన్యాసములో, అంధకారములో ఉన్న ప్రజలకు, ముఖ్యముగా ఆంధ్రదేశములోని తెలుగువారికి సువార్తను అందించి, వారిని వెలుగులోనికి నడిపించుటయే తన జీవిత ధ్యేయమని తెలియుపరచెను. లేదా కొలంబియా వెళ్ళుటకైనను తన సంసిద్ధతను తెలియజేస్తూ తుది నిర్ణయమును ప్రభువునకు, సొసైటీ వారిని వదిలివేసినాడు. ఈ నిర్ణయము సొసైటీ వారికి పూర్తిగా నచ్చినది. ఆంధ్ర దేశములో తాను చేసిన సేవ, పడిన కష్టములు, తత్ఫలితముగ కొంతమంది క్రీస్తును తన స్వంత రక్షకునిగ అంగీకరించి, బాప్తీస్మము పొందిన విషయములను న్యూయార్కు, ఫెన్సిల్వేనియా రాష్ట్రములోని సంఘములలో వివరించినాడు. ఆయా సంఘములు ఇండియాలోని మిషను పనియొక్క ఆవశ్యకతను గుర్తించినవి. గుంటూరు కలెక్టరు హెన్రీస్టోక్స్‌గారు ఆయనను ఆహ్వానించిన విధానము, ఆయన అందించిన ప్రోత్సాహము, చేసిన సహాయము మొదలగు విషయములను తన ప్రసంగములో పదే పదే ప్రస్తావించాడు.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in



**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,

GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,

గుంటూరు-522004 (ఫోన్:9959952838)



**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)

నారాచంద్రబాబునాయుడు కాలనీ

విజయవాడ-520010

(ఫోన్:9849819094)

**For your**

**VIDEO & AUDIO NEEDS VISIT**

**JAKIE DIGITALS,**

**VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



**క్విజ్** # అక్టోబరు నెల ప్రశ్నలు **67**

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

## సామెతలు 1 నుండి 10 వరకు

**సామెతలు జ్ఞాని అయిన సొలొమోను లోకజ్ఞానము, మరియు దైవ జ్ఞానమును గురించి వ్రాయబడిన గ్రంధము.**

**1. జ్ఞానమునకు ముఖ్యాంశము ఏమిటి?**

**2. సామెతలు గ్రంథము యొక్క మూల వాక్యము "యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట" అనే వాక్యము ఎన్ని సందర్భములో చెప్పబడినది?**

సెప్టెంబరు నెల ప్రశ్నలకు జవాబులు:

**1. ఎవరి కన్నులు యెహోవావైపు చూచు చున్నవి?**
**జవాబు** : సర్వజీవుల కన్నులు యెహోవావైపు చూచుచున్నవి.
**సుశీల రాజరావు నర్సారావుపేట, క్రిష్టియానమ్మ నంది కొట్కూరు** కీర్తన 145: 15.

**2. గడ్డి పెరుగు స్థలము ఇదా?**
**జవాబు** : గడ్డి పెరుగు స్థలం ఇల్లు కాదు. ఎందుకంటే అది ఎదుగక మునుపే వాడిపోవును. **కీర్తన 129:6.**
అన్నమ్మదానియేలు నర్సారావుపేట, శాంతగ్రేస్ మచిలీపట్నం

జవాబులు ప్రయత్నించిన వారు :

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**
**శ్రీమతి పి.యమ్. సుశీల రాజరావు (నరసరావు పేట)**

**25వ పేజీ తరువాయి భాగం**

ఇంటివారిలో ఉన్న పరిశుద్ధులకు వందనములు చెప్పి నట్లుంది. ప్రొఫెసరు "డంకను"గారి ప్రకారము నాటి రోమా ప్రభుత్వము, ప్రపంచము అన్ని దేశాలను పరిపాలిస్తుంది. ప్రతి దేశములోను గవర్నమెంటు వారి పారిపాలన విభాగము ఉంటుంది. వాటిని ప్రెతోర్యమని, కైసరు ఇంటివారని, కోట అని అంటారు. కనుక ఫిలిప్పీలోని గవర్నమెంటు సెక్రటేరియట్‌లో నివశించేవారని అర్ధము.

ఎఫెసు చెరసాలలో పౌలు ఉన్నట్లయితే ఆయనపై అభియోగము ఏమిటి? దానికి ప్రొఫెసర్ డంకన్‌గారు ఎఫెసులోని "కరణం" (గవర్నమెంటు గుమస్తా) జనులను శాంతింపచేస్తు, ఈ అల్లరి అన్నాడు.

ఆసియాలోని యూదులు పౌలుగారి మీద బలమైన కేసులు పెట్టారు. దేవాలయ ధనము తిరస్కరించి, యెరూషలేము తీసుకుని వెళ్తానన్నాడని, గవర్నమెంటు వ్యతి రేకి అని చెప్పారు. లేకపోతే వారిజోక్యం ఎలా వస్తుంది. అంతేకాక నాటి రోమా పరిపాలకులలో వ్యక్తిగత కక్షలు, మొదలైనవాటిలో పౌలును నిందితునిగా చెయ్యనున్నారు.

అయితే లూకా గారు అపోస్తులులకార్యములో ఈ సంగతులు ఎందుకు వ్రాయలేదు అని ఎవరైనా అడుగ వచ్చును. అపోస్తులుల కార్యములలో వ్రాసిన లూకాగారు పరిశుద్ధాత్మ నాటి సంఘములలో ఏ విధముగా నడిపించాడు అనే విషయమే తప్ప, రాజకీయాలు కాని, మరి ఈ లోక సంబంధమైన విషయాలు వ్రాయలేదు. ఆసియా దేశాధి కరులలో కొందరు పౌలుగారి స్నేహితులై ఉన్నారని, అపో స్తులుల కార్యములు 19:31లో చెప్పబడింది.

ఆ స్నేహితులు ఎవరు? రోమా ప్రొకౌనిల్స్ "జెనియస్ సిలానస్ " నీరో ప్రభుత్వములో విషప్రయోగము చేయబడిన మొదటి వ్యక్తి. "గల్లియోను" కొరింధీకు గవర్నరుగా ఉన్నప్పుడు పౌలు మీద యూదులు అనేక మారులు అభియోగము తెచ్చారు. ఈ గల్లియో ఎవరు? రోమా చక్రవర్తి నిరో, ప్రధానమంత్రి "సెనాకా" తమ్ముడు వీరందరికి పౌలు పరిచయుడే. కాబట్టి పౌలుగారి సేవ ముగింపులో వ్రాయబడినవి కావని ప్రొఫెసర్ డంకన్ గారు ఎఫెసులో పౌలుగారి సేవ, అనే పుస్తకం వ్రాశారు.

**(సమాప్తం)**

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 12

కొండమీద ప్రాతఃకాల ప్రసంగ సేవ మూడు సంవత్సరాలు నిరాటంకముగా సాగింది. "శ్రీగిరి" హైందవ దేవాలయము, క్రైస్తవ ప్రార్ధనా మందిరము కొండమీద ప్రక్క ప్రక్కనే ఉన్నవి. ఉదయం నాలుగు నలఫై అయిదు నిమిషాలకు సామ్యేలు మైకులో రెండు పాటలు పాడేవాడు. మొదటిపాట మాసిలామణిగారు వ్రాసిన "రండి సువార్త నదముతో రంజిలు సిలువని నాదముతో తంబుర సితార నాదముతో ప్రభుయేసుదయానిధి సన్నిధికి" అని పల్లవి పాడి తర్వాత యేసే దేవుని ప్రేమస్వరూపం యేసేసర్వేశ్వర ప్రతిరూపం అంటూ మిగిలిన నాలుగు వచనాలు నాలుగు నాలుగు నాలుగులు పదహారుసార్లు లైనులైనుకి యేసు అనే పదము. కనుక యేసు అనే నామము ప్రతిరోజు ఒంగోలు కొండమీద మ్రోగిపోతుంది. "యేసు అనే నామమే చాలు" మూడుసంవత్సరాలు కొండమీద పాట పాడి యేసును గురించిన వాక్యము చెప్పేవాడు.

కొండమీద పోలీసు సూపరింటెడెంటు గారి నివాసము ఏర్పాటు చేసిన తర్వాత వారు ఓ ఉదయాన్నే, చదువుకొనే పిల్లలు పరిక్షలకు సిద్ధపడే సమయము కనుక వేకువజామున మైకు వాడవద్దని సామ్యేలుతో సంతకము చేయించుకున్నారు. అంతటితో ప్రాంతఃకాల సేవా పరిచర్య ఆగిపోయింది.

రోజు సైకిల్ మీద రెండుకిలోమీటర్లు, సైకిలు పైకినెట్టుకొంటూ, అరకిలోమీటరు ప్రయాణం చేసి వాక్య పరిచర్య చేసేటప్పుడు – ఏం యేసుప్రభువు ఓ చిన్న మోటరు సైకిలు ఇవ్వకూడదా? అని మనసులో అనుకునేవాడు. ఎప్పుడైనా సమాధులతోటకు భూస్థాపిత కార్యక్రమమునకు సైకిల్ మీద వెళ్ళినప్పుడు రక్తసంబంధికులు కారులో వచ్చి వెళ్తుంటే, చిన్న చిన్న యవ్వనస్థులు మోటరు సైకిల్ మీద వెళ్తుంటే, ఏం ఓ మోటారు సైకిల్ ఇవ్వలేకపోయాడే దేవుడు? అని మనసులో అనుకొనేవాడేకాని, ఎన్నడు ఆయన్ని అడగ లేదు. ఎందుకంటే అడకుండానే అన్ని ఇస్తున్న దేవుడ్ని అడిగి ఆయనను తక్కువ చెయ్యటం ఎందుకు? అనుకునేవాడు. ఆయన ప్రేమగల దేవుడు కనుక ఎక్కడో నాశన కూపంలో కూరుకుని ఉన్నవానిని పట్టుకుని తీసుకుని వచ్చి, మరణశయ్య పై పరుండి గంటలలో మరణించి ఈపాటికి మనుష్యులందరిచే మరువబడియుండవలసిన వానికి ఆయన స్వరూప దర్శనము ఈ లోకంలో ఇంత వరకు ఎవరికి ఇవ్వని విధముగా దాదాపు అరగంట ఆయనతో కపెర్నహూములో త్రిప్పుకొనిన వానిని, జీవాధిపతియై వచ్చి, జీవము ఇచ్చిన వానిని ఏమి అడగాలి. "ఈ లోకంలో జీవించి ఉండగానే యేసయ్యతో సమకాలికునిగా గడిపిన గొప్ప భాగ్యము కంటే గొప్ప భాగ్యము ఎవరికి కలిగింది" అని అనుకునేవాడు.

▪ ▪ ▪

నవల అంటే క్రొత్తదనం, క్రొత్తది. తరహా క్రొత్తది. పోకడ క్రొత్తది. ఇందులో సంధి, ప్రాసలు, వ్యాకరణము కాదు గాని, చదువరులకు అర్థమయే విధంగా నడవాలి. మనం మాట్లాడినప్పుడు మనుషులకు ఎలా అర్థం అవుతుందో, చదివేటప్పుడు అర్థం కావాలి. ఎవరైనా మనతో మాట్లాడేటప్పుడు మనకు అర్థం కాకపోతే, మనం వాళ్ళని అడుగుతాము. మళ్ళీ చెప్పమంటాము. ''నవల చదివేటప్పుడు మనకు అర్థం కాకాపోతే రచయితను ఎలా అడుగుతాము?" కనుక చదివే వారికి సంగతి అర్థం కావాలి. చదువరులకు అర్థం కావటానికి ఏదో ఒకటి వ్రాయాలి. ఆసక్తి కలిగించేలా వ్రాయాలి.

కాని బైబిలులోని ఓ పాత్రను నవలగా పరిచయము చేయడం కత్తిమీద సాము లాంటిది. రచన బైబిలు పరిధిని దాటిపోకూడదు. బైబిలులో ఓ సన్నివేశము నవలలో వ్రాయాలంటే చాల కష్టము. చిన్నప్పటినుండి బైబిలులోని పాత్రలను మనం, మన ఇష్ట మొచ్చినట్లుగా అర్థం చేసుకున్నాము. ఊహించుకున్నాము. కాని మనకు ఆ సంఘటనలు వివరించి చెప్పినవారు, వారి ఊహలను

మన మెదడులో రుద్దారే కాని, అది యాదార్ధమా? కాదా! అని అలోచించలేదు.

ఉదాహరణకు అబ్రహాము ఇస్సాకును మోరియా కొండలమీదకు బలికై తీసుకునిపోయినప్పుడు ఇస్సాకు చిన్న పిల్లవాడు అనుకుంటాము. అలానే చెప్పారు. బొమ్మలు వేశారు. కాని నిజానికి ఆ సంగతి జరిగినప్పుడు ఇస్సాకు వయస్సు దాదాపు ఇరవై సంవత్సరాలు ఇది యాదార్థం.

దావీదు మధ్యాహ్నం నిద్రపోయి, సాయంకాలం లేచి తన ఇంటి మీద నుండి క్రిందికి చూస్తే, స్నానం చేస్తున్న ఓ స్త్రీ కనిపించింది. ఇది ఎంత అసహజం, రాజు ఇంటి ప్రక్కన మరొక ఇల్లు ఉంటుందా? కనీసం కలెక్టరు గారి ఇంటి ప్రక్కన ఓ ఇల్లు కూడా ఉండదు. అయితే బైబిలు అబద్ధం చెప్పిందా? ఎప్పుడూ చెప్పదు. మరెలా? సందర్భము యాదార్థం. దావీదు మిద్దెమీద నడుచుచూ పై నుండి చూడగా, ఖచ్చితంగా దావీదు ఇంటి ప్రక్కన కాదు. కాని ఆ స్త్రీ చాలదూరములో తన ఇంట్లోనే స్నానము చేస్తుంది. దావీదు చాలదూరములో ఆ స్త్రీ చూడలేనంత దూరంలో ఉన్నాడు. ఎలాచూచాడు. దూరదర్శిని (బైనాక్యులర్స్) లాంటి దానితో అయితే బి.సి.1000 బైనాక్యులర్స్ ఉన్నావా? పరిశోధన చెయ్యటానికి నెలనాళ్ళు పట్టింది.

దావీదు రాయితో గొల్యాతు నుదుట కొట్టేను. ఆ రాయి గొల్యాతు నుదుట చొచ్చెను. అయితే గొల్యాతు శిర స్త్రాణము అతని నుదుటని కూడా కప్పి ఉంచిందా? ఆ రాయి ఆ శిరస్త్రాణమును నుదుట బలమైన రాగి రేకును కూడా పగులగొట్టుకొని ఇనుము వంటి బలమైన మానవ కపాళము పగల గొట్టుకోని లోనికిపోయింది. ఇది దైవశక్తి.

గొల్యాతు ధరించిన శిరస్త్రాణము నొసలు మీదకి వచ్చిందా? అది తెలుసుకోవటానికి రెండు నెలలు పట్టింది. హైదరాబాదు వెళ్ళి "సాలార్‌జంగ్" మ్యూజియంలో ఉన్న సంపూర్ణ కవజాలను పరీక్షించాడు సామ్యేలు.

గొల్యాతు మీదకు పోవటానికి సౌలు దావీదుకి తన యుద్ధ వస్త్రాలను ఇచ్చాడు. అంటే దావీదు సౌలు అంత ఎత్తున ఉన్నాడు. దావీదు అప్పటికి ఇరవైయొక్క సంవత్సరాల యువకుడు. కాని వడిశెల పట్టుకొనిన చిన్న బాలుడు కాడు. ఇలా ప్రభువు కృప వలన ఒక్కో పుస్తకము వ్రాయటానికి రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాలు పట్టింది. ఎదో ఒకటి వ్రాసి ముగించటం కాకుండా ప్రతి పుస్తకాన్ని వ్రాసేటప్పుడు అందరి సంగతులు బయలుపరచాలని దేవుని బహుగా బ్రతిమాలు కొనేవాడు సామ్యేలు.

▪ ▪ ▪

"నిత్యజీవజలము" మాసపత్రిక చాల భారమై పోయింది. ప్రింటింగ్, బైండింగ్, పోస్టింగ్ అన్నిటికి డబ్బులు కావాలి. పత్రికలో ప్రకటనలు ఉంటే, చదువరులు మనసు ఆధ్యాత్మిక నుండి ప్రకటనల మీదకు పోతుంది. పత్రిక, చందా డబ్బులతో ఎవరు నడుపుతారు? ఇప్పుడు వాడుకలో ఉన్న క్రైస్తవ ఆధ్యాత్మిక పత్రికలన్ని దాదాపు ఎదో ఒక సంస్థకు సమాచార ప్రకటన అయియున్నది. తమ సేవను పదిమందికి తెలియటానికి ఫోటో ప్రదర్శన అయియున్నది.

ప్రతి పత్రికకు నాలుగు రూపాయలు బుక్ పోస్టు స్టాంపు అతికించాలి. ఒంగోలులోని చందాదారులకు (వారు చందా కట్టినా, కట్టపోయినా) స్వయముగా అందించేవాడు. "నిత్యజీవజలము" మాసపత్రికను ఓ రోజు ఒంగోలులో గోపాలనగరంలోని దైవజనులు డి.వి. కృపారావుగారికి పత్రిక ఇవ్వటానికి వెళ్తే, వారు చెప్పారు– మీరు ఈ పత్రికను గవర్నమెంటులో న్యూస్ పేపర్ల చట్టం క్రింద రిజష్టర్ చేసుకుంటే, తపాలా రాయితీ లభిస్తుంది. కనుక డిల్లీకి వ్రాయండి అని అడ్రసు ఇచ్చారు.

ఆ అడ్రసుకి ఒక సంవత్సరము అంటే పదిసార్లు రిజిష్టరు చేయవలసిందిగా ధరఖస్తు పంపించాడు. కాని ఒక్కదానికైనా జవాబు రాలేదు. చివరికి "డిల్లీ" వెళ్ళి స్వయముగా ఆర్.యన్.ఐ. వారిని కలవాలి అనుకున్నాడు. ఇంతలో డిల్లీ నుండి ''జస్వంత్‌లాల్'' అనే ఆయన సామ్యేలుకు ఒక ఉత్తరం వ్రాశారు. నేను ఆర్.యన్.ఐ.లో మీ అప్లికేషన్‌ని చాల సార్లు చూసాను. మీకు ఆ ఆఫీసునుండి ఎటువంటి సమాచారము ఇవ్వరు. మీరు కలెక్టరుగారి దగ్గర "పత్రిక"కు డిక్లరేషన్ తీసుకొనిన వెంటనే డిల్లీలో రిజష్టరు చేయించుకోవాల్సి ఉంది అని చెప్పారు. **(సశేషం)**

సాక్ష్యము

# ప్రార్థించి నెమ్మది పొందాను

2

చోరగుడి కనికరమ్మ - కోలవెన్ను

నా చిన్న కుమారుడు జాక్సన్ ఈయన వివాహం కోసం ప్రభుసన్నిధిలో ప్రార్థన చేస్తుంటే, 7వ తేదిన ఏప్రియల్ నెలలో క్రొత్తతాటాకుల పందిరి, క్రింద ఆడవాళ్ళు కూర గాయలు కోస్తున్నారు. క్రొత్తగంపలో సొరకాయలు కనబడు చున్నవి. ఇది పెండ్లిచిహ్నమే అనుకున్నాను. కాని తృప్తి చెందక మరల 8వ తేదిన వాక్యము ద్వారా చూపించు ప్రభువా! అని అడిగి కనిపెట్టుచున్నాను. యోహాను సువార్త 2వ అధ్యాయమందు కానా వివాహము చూపించాడు. ఎంతో సంతోషపడ్డాను. ఈయనకు కూడ శుభలేఖపై వేయుటకు వాక్యము అడిగాను. ప్రార్థనలో కీర్తన 118:24వ వచనం బయలుపడింది. చిన్న కోడలు గోల్డ్‌స్పాట్ లంగా బ్లూ వోణి వేసుకుని చేటలో కందిపప్పు చెరుగుతూ, గుమ్మములో పెద్ద జడతో ప్రార్థనలో కనిపించింది ఇది సత్యం. ఆలాగే పెద్దజడ ఉన్న అమ్మాయి కుదిరింది. చిన్న కుమారుని వివాహము పెట్టుకున్న తరువాత మా డాబా వెనుకవైపు కిచెన్ గోడను లారీ డీ కొట్టి గోడ విరిగింది. అరిష్టమని భయపడ్డాము. లారీ అతను మా మాష్టరుగారి విధ్యార్ధి. లారీ అతను ఇసుక, ఇటుకలు, సిమెంటు ఇచ్చాడు. వాకిలంత గచ్చువేశాము బాగా ఆరింది. తరువాత తుఫానని వార్తలు, ప్రభు పాదాలపై పడ్డాను. వివాహము జరిగే వరకు ఎలాంటి అటంకము రాకూడదు ప్రభువా! అని ప్రార్థన చేశాను. వివాహము ఆరు రోజులుంది అనగా! తీక్షణమైన ఎండ, కట్టెలు ఆరినవి, చక్కనివాతావరణంలో వివాహం జరిగింది. చర్చిలో నుండి వధూవరులు బయటకు వచ్చుట బయట ఎండలోనుండి నేను చూస్తున్నట్లు ప్రార్థనలో చూచాను. వివాహం కూడ అలాగే చూచాను. దేవునికి స్తోతం! హల్లెలూయా..! చిన్న కుమారునికి ఇద్దరు ఆడపిల్లలు. కిరణ్మయి, శాలిని.

నాకు ప్రార్థనలో కొన్ని దృశ్యములు కనిపించాయి. ఒక పాష్టరు గారికి చెప్పాను. అమ్మా! అవి ఎవరు చూపినది, ఏ టైంలో చూపినది, ఆ యేసయ్యనే అడుగమ్మా అన్నాడు. అలాగే ఒంటిగంట వరకు మెలుకువగా ఉండి ఒక్కొక్కటి అడుగుచున్నాను. స్పష్టముగా వినబడుచున్నవి.

1. నా చిన్నకుమారుడు చేతిలో వడిశెల ఉన్నది. వంగి రాళ్ళు ఏరుచున్నాడు. అది దావీదు విజయమని మనస్సులో అనుకున్నాను.

జవాబు:- హైద్రాబాద్ నుండి శేఖర్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తాడు ,వచ్చి అబ్బాయిని పిలుచుకొని వెళ్ళినారు. ఇప్పుడు గవర్నమెంటు జాబు పౌర సమాచార శాఖలో చేస్తున్నాడు.

2. బాదం ఆకారంలో ఉన్న పింగాణి పాత్ర దానిలో ఒక హస్తము పింగాణి జగ్గుతో నీళ్ళు పోస్తున్నట్లు. పక్కన ఐదు చిన్న సంస్కారం ఇచ్చు గ్లాస్లు ఉన్నవి. వాటిలో గోధుమ గింజలున్నవి.

జవాబు:- పోయుచున్నవి జీవజలములు. గ్లాస్‌లో ఉన్నవి వాక్యమను విత్తనములు. అవి ఫలించి విస్తరించి అనేక మందికి ఆహారమగును. గ్లాసులలో నీళ్ళున్నవి.

3. ఒక గదిలో బల్లపై తెల్లనివి రెండు అరచేతులు, బలమైన, చక్కని హస్తములు. ఆ హస్తములలో వెయ్యి క్యాండిల్స్ అంత వెల్గు కల్గిన బల్బులాంటిది. గది అంత చాలా వెలుగు. ప్రకాశంగా కనిపించుచున్నది.

జవాబు:- ఆ ప్రకాశించుచున్నది నీ వినయ విధేయతలను చూపించు రత్నము అని వినిపించినది. ఎంతో సంతోషంతో ఎన్నో స్తుతులు స్తోత్రములు చెల్లించినాను. ఆయనకే మహిమ కలుగును గాక!

నేను కోలవెన్ను సి.బి.యం. స్కూల్‌లో పనిచేయు చున్నప్పుడు ఆఖరి పరీక్షలు జరుగుచున్నవి. రెండవ క్లాసు చిన్న క్లాసే కదా! అని ప్రశ్నల పత్రిక పట్టుకుని ప్రశ్నలన్నీ పిల్లలను అడిగాను. అన్నీ కరెక్టుగా చెప్పారు. హెచ్.యం. గారు కూడా విన్నారు. చక్కగా చెప్పారు అని మెచ్చుకున్నారు. ప్రశ్నల పత్రికలు పిల్లల చేతికిచ్చాను. వ్రాస్తూ ఉన్నారు. కానీ కొన్ని డిక్టేషన్ తప్పులు వ్రాస్తున్నారు. పాములాగ ఉండే కూరగాయ ఏది? అని ప్రశ్న. ఎనిమిది మంది పిల్లలు చక్కగా వ్రాశారు. మిగిలినవారు పొటలకాయ, పొట్లకయ, పొట్టికాయ అని తప్పులు వ్రాస్తున్నారు. ఆఖరి పరీక్షలు

కదా! పై అధికారులు చూస్తారేమోనని కొన్ని మాటలు బోర్డుపై వ్రాశాను. పొట్లకాయ, చేప, తేనె, కప్ప అనే మాటలు వ్రాసి, అవి చూచి వ్రాయండి అని కుర్చీలో కూర్చున్నాను. కండ్లు మూసుకున్నాను. నా ఎడమ ప్రక్క సిలువలో బలబల రక్తము కారుచు ముండ్ల కిరీటముతోయున్న యేసయ్యను చూచాను. గడ గడ వణుకు వచ్చింది. చెమట పట్టి భయంతో లేచి బోర్డుపై ఉన్న పదములను చెరిపి వేశాను. ప్రధానా ఉపాధ్యుని సీటు వద్దకు వెళ్ళి చెప్పాను. ఏదో అవిధేయత పని చేసియుంటారాంటీ అన్నారు. ఎంత గొప్ప దర్శనమాంటీ అని రెండు చేతులతో కండ్లు మూసుకున్నది. రెండు కళ్ళు నీళ్ళతో ఉన్నవి. నాకు వెంటనే సామెతలు 8:17,18,19. మరియు హెబ్రీ 6: 4,5,6 వ వచానాలు గుర్తుకు వచ్చినవి. కన్నీళ్ళతో క్షమాపణ ప్రార్ధన చేసుకున్నాను. స్కూల్ పని నిమిషం పోనివ్వకుండ, పాఠాలు, కొన్ని పాటలుగా వ్రాసి, అభినయ గీతాలు, కుమ్మేలు, నవభారతి, గ్రూఫ్ కుమ్మీ, భరతమాత పూజ, డ్యాన్స్, స్టార్ కుమ్మీ, వానధనస్సు సాంగ్ అభినయంతో నేర్పించాను. కంకిపాడులో టీచర్సుకు ప్లే పెస్టివల్ జరిగింది. మా స్కూల్ నుండి వెళ్ళాము. మా పిల్లలు ప్రదర్శించిన కుమ్మీలకు, అభినయగీతములకు, గ్రూఫ్ డ్యాన్సులకు బహుమతులన్ని మా స్కూల్‌కి వచ్చినవి. (ఫస్టు) పిల్లలు దుప్పటి పరచి దానిలో కట్టి తెచ్చుకున్నారు. సెంటర్ క్లాసులో మోడర్ లెస్సన్ ఎవరు హాజరుకాకున్న నన్ను చెప్పమనేవారు. 5వ క్లాసుకు కూడ పాఠాలు ఇచ్చాను. ఇన్స్‌పెక్టరు గారు గమనించి, 'చాలాబాగుంది టీచర్' అన్నారు. తెల్లకాగితములు కొని, చిన్న నోట్సులు కుట్టి ఇంటి లెక్కలు చేసుకొనుటకు ఇచ్చాను. ప్రతి ఉదయం, పాటలు, బైబిల్ స్టడీ, ప్రార్ధన, సండేస్కూల్, స్త్రీల సమాజము, పెద్దల విద్య, రావీలు జరిగేవి. పిల్లలకు 10 బైబిల్ కథలు, 20 వాక్యములు, చురుకుగా, శ్రద్ధగా, భయంతో, భక్తితో, మనుష్యుల దయయందును, దేవుని దయయందును, నా టీచరు వృత్తిని నెరవేర్చాను. తన పనియందు నిపుణత గలవానిని చూచితివా?అను దైవభీతి కలిగియున్నాను. బదిలీ సమయంలో క్లాసుకు పునాది కావాలి ఆమెను ట్రాన్స్‌ఫర్ చేయవద్దు అని మేనేజరు గారికి గ్రామస్తులు చెప్పారు.

**(సమాప్తం)**

## 9వ పేజి తరువాయి భాగం

తీసుకొని వెళ్తుంటే పడిపోయింది. కండ్లు తేలేసింది. నాకు భయంగా ఉంది. ఆటోలో తీసుకుని వెళ్ళి డాక్టరుగారికి చూపించాము. ఆయన వెంటనే కావలికి వెళ్ళి మందులు తెమ్మని రాసి ఇచ్చాడు' అని చెప్పి, 'అయ్యవారమ్మా! ఈ గండం నుండి నన్ను గట్టెక్కించు. ఒక 150 రూ॥లు ఇవ్వు. నీ కడుపున పుట్టాను' అంటూ ఏవేవో చెప్పాడు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. నాకు ఎటూ తోచలేదు. నేను 2000 ఇస్తే యల్లమంద్య వాళ్ళు పది గంటలకు బస్సులో వెళ్ళి, పైపులు తెచ్చుకోవాలంటున్నారు. వాళ్ళకు తరువాత ఎలాగో చెయ్యవచ్చు. ముందు అవసరంలో, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని నిర్ణయించుకుని, 150రూ.లు శ్రీనివాసులుకు ఇచ్చాను. తరువాత తక్కువ పడ్డ డబ్బులు 'ఎలా ప్రభువా?' అని చిన్న ప్రార్ధన చేసుకున్నాను. బీరువాలో ఉన్న పాత పర్స్‌లో చూడు అని ఎవరో మూడుసార్లు చెప్తున్నట్లు' అనిపించింది. వెంటనే బీరువా తెరిచి పాత పర్స్‌లో చూచాను. నా కండ్లను నేనే నమ్మలేకపోయాను. పర్సులో క్రొత్త 50 రూపాయల నోట్లు మూడు కనిపించాయి. ఆశ్చర్యపోయాను. దేవుడు నాకు చేసిన ఈ అద్భుత కార్యానికి దేవునికి కోటానుకోట్ల స్తోత్రాలు చెల్లించాను. ఆ పర్సుని ఇప్పటికి వాడుకుంటున్నాను. ఆ పర్స్ నా దేవునికి తెలుసు అది ఎప్పుడూ ఖాళీగా! ఉండదు. వంద రూపాయలైన ఉంటాయి. బస్సు ఆ సమయంలోనే వచ్చి ఊర్లోకి వెళ్ళి ఉంది. ఒక అరగంటలో తిరిగి వస్తుంది. ఈలోపల యల్లమందయ్య కోడలు కోటమ్మ 2000రూ. కావాలంటూ వచ్చింది. ఆమెకు నా సాక్ష్యం చెప్పి, 2000రూ. ఇచ్చి పంపాను. తరువాత రోజు శ్రీనివాసులు 150రూ.లు తెచ్చి ఇచ్చి, 'అయ్యవారమ్మా! మా అమ్మ ప్రాణం కాపాడావు' అని కృతజ్ఞతలు తెలిపాడు. నేను నా దేవునికి నిండు కృతజ్ఞతాస్తుతులు చెల్లించాను. **(సమాప్తం)**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు



స్వీయ చరిత్ర

నా పేరు వై.యస్. చిన్నకొండారెడ్డి. నేను వై.యస్. వెంకటరెడ్డి గారి రెండవ కుమారుడను. మేము కడప జిల్లా పులివెందుల తాలూకా బలపనూరు వాస్తవ్యులము. బలపనూరు గ్రామంలో మా పూర్వీకుల ఇల్లు ఒక సందులో ఉన్నందుచేత మా కుటుంబమునకు సందింటి వారు అని పేరు వచ్చింది. (యెదుగూరు సందింటివారు) అందువలననే మా కుటుంబాలను వై.యస్. కుటుంబములని పిలుస్తూ వచ్చారు.

నా తండ్రి వై.యస్. వెంకటరెడ్డి గారు సనాతన భారతీయ సాంప్రదాయాలపట్ల నిష్ఠాగరిష్టులు. వారు బాల్యం నుండి భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఎంతో మక్కువ కలిగినవారు. వేదాంత సభలలో భక్తిపురాణ గ్రంధాలను చదివి వినిపించేవారు. మా తండ్రిగారు గురోపదేశం పొంది, అనేకమందికి భజనా విధానాలను నేర్పిస్తూ ఉండేవారు. ప్రతిదినము దీక్షాస్నానం ఆచరిస్తూ, రుద్రాక్షలు ధరించి అధికంగా పూజలు ఆచరించేవారు. బాల్యంలోనే భారతీయ భక్తిగ్రంథాలు అన్నింటిని చదివి వాటిలోని నీతివాక్యాలు అనేకమందికి ఉపదేశిస్తూ ఉండేవారు.

నా తండ్రి వెంకటరెడ్డిగారు మా కుల వృత్తి అగు వ్యవసాయమందు విశేషమైన శ్రద్ధ కలిగి ఉండేవారు. ఆయనకు బత్రాజులు హిందూమత వేదాంత విషయాలను ఉపదేశించుట వలన స్వయంగా భజన కూటములు జరిపించే యోగ్యత లభించింది. మనశ్శాంతి కోసం నిరంతరం పురాణాలు పాటించేవారు. మత గురువులతో కలిసి తీర్థయాత్రలు చేస్తూ, దేవాలయాలు దర్శించేవారు. మెడలో రుద్రాక్షలు, నొసట విభూది ధరించి, నమఃశివాయ మంత్రం జపించేవారు. తిరుమల వెంకటేశ్వరుని కొలుస్తూ, ఆ భక్తిభావంతో తన ఐదుగురి పిల్లలకు "వెంకట" అను పేరు కలుపుతూ, నామకరణం చేసారు. బలపనూరు ప్రాంతం పచ్చని పైరుపంటలకు నిలయమైనట్టుగానే, వెచ్చని రాజకీయాలకు నిలయముగా ఉండేది. ఆ గ్రామంలో రైతులు, భూస్వాములు (ధనికవర్గాలు, అణగారిన వర్గాలు) వారు నివసించేవారు. నా తండ్రి వెంకటరెడ్డిగారు ఎవ్వరికి హాని కలుగకుండా పేదప్రజలకు ఎన్ని సమస్యలు వచ్చినా వాటిని సామరస్యంగా పరిష్కరిస్తూ, అనాధ ప్రజల పాలిట ఆపద్బాంధవుడిలా ఉండేవారు. గ్రామంలో అందరూ సామరస్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతోనే ఆయన అందరికి అందుబాటులో ఉండేవారు.

నా తండ్రి గారు ఇద్దరు స్త్రీలను వివాహమాడినట్లు నాకు తెలియవచ్చింది. మొదటిసారి పులివెందుల తాలూకా బోనాల గ్రామవాస్తవ్యులు సిద్ధారెడ్డిగారి కుమార్తె లక్ష్మమ్మ అను ఆమెను పెండ్లి చేసుకొనెను. ఆమెకు సంతానం లేనందున నా తండ్రి రెండవసారి కమలాపురం తాలూకా ఉలవలపల్లె రాజుపాలెం వాస్తవ్యులు పాళెం చెన్నారెడ్డి గారి కుమార్తె అయిన మంగమ్మ అను ఆమెను వివాహమాడినట్లు తెలియవచ్చింది. రెండవ భార్య మంగమ్మ గారు గర్భము ధరించిన కొంతకాలానికే నా తల్లి అయిన లక్ష్మమ్మ గారు కూడా గర్భము ధరించగా, ఆ కాన్పులో జన్మించిన కుమార్తె చనిపోయింది. తదుపరి రెండవసారి లక్ష్మమ్మ గారు గర్భము ధరించగా, దేవుని మహాకృపను బట్టి నేను జన్మించాను. నేను జన్మించినది 1913వ సంవత్సరం జూలై 13వ తేది అని నా తండ్రి పొందుపరచిన వివరములను బట్టి తెలుకున్నాను.

నేను దాదాపు 5వ తరగతి వరకు బలపనూరు ఎలిమెంటరీ స్కూలులో చదువుకున్నాను. తరువాత 1924వ సంవత్సరంలో పులివెందుల రైతుల హైస్కూల్లో 5వ తరగతిలో చేరితిని. నేను 1928 వరకు ఫోర్త్ ఫాం (9వ తరగతి) ముగించి సర్టిఫికెట్ తీసుకొని చదువు ముగించాను. నేను ఇంటి వద్ద ఉన్న సమయంలో నా తండ్రికి వ్యవసాయ పనులలో సహకరిస్తూ ఉండేవాడిని. నా తండ్రిగారు ఒక వైపు సనాతన భారతీయ హిందూ మతాచారములపట్ల ప్రగాఢ నమ్మకం పెంపొందించుకుని, మరోవైపు సామాజిక స్పృహ, సేవాదృక్పథం కలిగి ఎంతో ఆదర్శప్రాయమైన జీవితాన్ని కలిగియుండేవారు. నా తండ్రి వై.యస్.

వెంకటరెడ్డి గారికి బాల్యము నుండి క్రైస్తవమతమంటే ద్వేషం కలిగి ఉండి, ఇది పరాయి మతమని, మాల, మాదిగలకే ఈ మతం పరిమితమని అపహాస్యంగా చూసేవారు. యేసు క్రీస్తు విదేశీ దేవుడని ద్వేషిస్తూ ఉండేవారు.

నేను 12 సంవత్సరముల వయస్సులో ఉండగా బలపనూరులో బడిపంతులుగా పనిచేస్తూ ఉన్న ఐజయ్య గారు మా నాన్న గారికి యేసుక్రీస్తు ప్రభువు జీవిత చరిత్రగల క్రొత్త నిబంధన గ్రంథాన్ని ఇచ్చి, "అయ్యా దయచేసి దీనిని బాగుగా చదవండి. మీకు ఇష్టం లేకపోతే వాపసు ఇవ్వండి" అని చెప్పారు. క్రొత్తనిబంధన గ్రంధంలోని తప్పులను, పొరపాట్లను కనుగొనాలన్న ఉద్దేశ్యంతో గ్రంథాన్ని తెరిచారు. సరిగ్గా అదే సమయంలో మదూరు వాస్తవ్యులు డాక్టర్ నంబి నరసయ్య గారి స్నేహంతో క్రీస్తు భగవానుని గూర్చిన సత్య సువార్త పరిచయం జరిగింది. ఈ సమయంలోనే దేవుని దర్శనములను బట్టి మా ఇంట్లో క్రీస్తుప్రభువు పట్ల విశ్వాసం అధికమైంది. బైబిల్ గ్రంథ పఠనం చేస్తుండగా క్రీస్తుప్రభుని ఉపదేశంలో "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము" (మత్తయి 22:39) అనే మాట మా తండ్రి గారిని ఎంతో ఆకర్షించింది. ఈ విధంగా ప్రేమోపదేశాన్ని చేసినవారు ప్రపంచ చరిత్రలో మరొకరు లేరని గ్రహించారు. "యెహోవా తమకు దేవుడుగా గల జనులు ధన్యులు" అని కీర్తన 144:5లో వ్రాయబడిన ప్రకారం మహాదేవుడైన యేసు క్రీస్తును దేవునిగా విశ్వసించే మహాభాగ్యం మాకు లభించింది.

బైబిల్ గ్రంథ పఠన ద్వారా మా తండ్రి వై.యస్. వెంకటరెడ్డి గారు యేసుక్రీస్తు ప్రభువే సాక్షాత్తూ లోక రక్షకుడని, ఆయన కార్చిన పవిత్రరక్తం ద్వారానే పాపికి విమోచన, మోక్షమూ లభిస్తాయనే సత్యాన్ని గ్రహించారు. ఆ విధంగా మేము యేసుక్రీస్తు ప్రభువును స్వరక్షకునిగా అంగీకరించి, ఆరాధించటం ప్రారంభమైనది. మా తండ్రి గారితో కలసి నేను యేసుక్రీస్తునందు విశ్వాసముంచి, బాప్తీస్మం పొందాను.

ఆ రోజులలో కూలి పనికి వచ్చే వ్యక్తులకు జీతముగా! (సేరుముంతలు) ముంతలతో గింజలు కొలిచి ఇచ్చేవారము. పనివారికి జీతపు గింజలు కొలిచే పాత్రల పరిమాణము 1/3వ భాగం తక్కువ పరిమాణము ఉన్నట్టు తెలిసింది. అది ఎంతో అన్యాయముగా నేను భావించాను. యెహెజ్కేలు 45వ అధ్యాయం 9వ వచనం ప్రకారం, "యెహోవా సెలవిచ్చుచున్నాడు....నా జనుల సొమ్మును అపహరింపక నీతి న్యాయములను అనుసరించి నడుచు కొనుడి. ఇదే ప్రభువైన యెహోవా వాక్కు! ఖరాత్రాసులను ఖరాపడిని ఖరాతూమును, ఒక్కటే పడియు ఒక్కటే తూమును మీరుంచుకొనవలెను" దైవవాక్యమునకు లోబడి జీవించటమే మన ప్రధాన కర్తవ్యం!.

ఆ పొరపాటు తెలిసిన వెంటనే అది తప్పుగాను, అన్యాయముగాను భావించి తక్కువ పరిమాణములో ఉండిన కొలతశేర్లను, ముంతను తొలగించి వాటిస్థానంలో న్యాయమైన కొలత ఉండే ఖరాసేరు ఖరాముంతను ఉంచాను. ఈ విషయం నా తండ్రికి తెలిసినప్పుడు నన్నెంత గానో! అభినందించారు. ద్వితీ 24:14,15 వచనాలలో – "నీ దేశమందలి నీ గ్రామములోనున్న, కూలీ వానిని బాధింపకూడదు. ఏనాటి కూలీ ఆనాడే ఇయ్యవలెను. సూర్యుడు అస్తమింపకమునుపు వానికియ్యవలెను. వాడు బీదవాడు గనుక దానిమీద ఆశపెట్టుకొని యుండును. వాడు నిన్ను బట్టి యెహోవాకు మొర్రపెట్టుకొనగా అది నీకు పాపమగును" అని వ్రాయబడి ఉన్న ప్రకారం, కూలీపనికి వచ్చిన కూలీలకు ఏ దిన కూలీ ఆ దినమే ఇవ్వవలెనని నా తండ్రిగారు నాకు ఎప్పుడూ చెబుతూ ఉండేవాడు.

ఈ విధంగా నా తల్లిదండ్రులకు సహాయం చేస్తూ, నా తండ్రిని ఎక్కువగా ప్రేమిస్తూ ఉండేవాడిని. ఎఫెసీ 6:1,2లో ఉపదేశించినట్లు, "ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి. ఇది ధర్మమే. నీకు మేలు కలుగునట్లు నీ తల్లిని నీ తండ్రిని సన్మానింపుము. నీవు దీర్ఘాయుష్మంతుడ వగుదువు" ఈ లేఖన భాగంలోని ఆజ్ఞ, వాగ్దానములు, ఆశీర్వాదములు నేను నా జీవితములో ప్రస్ఫుటముగా చూసాను. తల్లిదండ్రులకు లోబడుట, వారిని ప్రేమించుట, వారి ఉపదేశములకు విధేయులగుట ద్వారానే ఏ వ్యక్తి అయినా తన జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోగలడని నేను అనుభవ పూర్వకముగా చెప్పగలుగుచున్నాను.

**(సశేషం)**

# నా దేవుడు చేసిన మేలు

శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్

దేవుని నామానికి స్తోత్రములు! దేవుడు చేసిన ఉపకారములను మనం మర్చిపోకూడదు. అవి అనేకుల దగ్గర పంచుకొన్నప్పుడు మాత్రమే మనం ఆశీర్వదించ బడతాము. మలాకి 3అధ్యాయంలో దశమ భాగమును, ప్రతిష్టితార్పణములను తీసికొచ్చి, నా మందిరంలోకి తెచ్చి, నన్ను శోధించినయెడల ఆకాశ వాకిళ్ళు విప్పి పట్టజాలనంతా ఆశీర్వాదాలు ఇవ్వడమేకాక, మీ పంటను తినివేయు పురుగులను గద్దించెదను అని వాగ్దానం చేశాడు.

ఒకసారి నేను నా భర్త రామోజీ ఫిల్మ్‌సిటీకి వెళ్ళాము. మేము అంతా చూస్తూ ఒక చోట కూర్చోని విశ్రాంతి తీసుకొని మరల తిరుగుతున్నాము. అలా తిరుగుతున్న సమయంలో నా చేతికి ఉన్న హ్యాండ్ బ్యాగ్ కనిపించేలేదు. అంతే! నా గుండె ఆగినంత పని అయ్యింది. ఆ హ్యాండ్‌బ్యాగ్‌లో పదిహేను వందలు, ఫోన్ బుక్ ఉన్నాయి. నా భర్త దగ్గర ఒక్క రూపాయి కూడ లేదు. ఇంక నా కాళ్ళు వణకడం ప్రారంభమైనవి. నా భర్త చాలా కంగారు పడుతున్నాడు. మేము దాదాపు ఒక యాభై కి.మీ వరకు ప్రాయాణం చెయ్యాలి. బస్సుకు వెళ్ళలంటే చార్జీలు కావాలి? ఎలా? వెంటనే మేము విశ్రాంతి తీసుకున్న ప్రదేశం దగ్గరకు వచ్చి వెదుకు చున్నాము. అక్కడ అనేకమంది ఉన్నారు. వెళ్ళేవాళ్ళు, వచ్చేవాళ్ళతో రద్దీగా ఉంది. ఎవర్ని అడగాలి? అడిగితే ఇస్తారా? అని చాలా బాధపడ్డాము. ఒక్క మాట ప్రార్థన చేశాను. నేను నువ్వు చెప్పినట్లు దశమభాగం తీస్తున్నాను. మా పంటను తినివేయు పురుగులను గద్దించు ప్రభువా! అని ప్రార్థించాను. సమయం 4.30ని ఇంక అరగంటకు అందర్ని అనగా 5 గంటలకు అక్కడ ఎవ్వర్ని ఉంచరు. అందర్ని ఆ రామోజీ ఫిల్మ్‌సిటీ వ్యాన్ వచ్చి ఎక్కించుకొని ఆవరణములోనికి తీసుకువెళ్ళతారు. దేవుని వైపు చూడటమే కాని చేసేది ఏమి లేదు. బ్యాగ్ వెదుకు తున్నప్పుడు అక్కడ ఒక పోలీస్ ఏమి వెదుకుచున్నారు అని అడిగారు. మా హ్యాండ్ బ్యాగ్ పోయింది అని చెప్పాము. ఎలాంటి హ్యాండ్ బ్యాగ్ అని అడిగారు. నల్లది అని చెప్పాను.

మీ బ్యాగ్ నాకు దొరికింది పలాన స్థలంలో ఉంది అని చెప్పారు. నా ప్రాణం తేలికైంది. అయిన డబ్బు ఉన్నదో, లేదో కనీసం ఫోన్ బుక్ అయినా ఉంటుంది కదా! నా భర్త స్నేహితునికి ఫోన్ చెయ్యవచ్చు అనుకుంటు ఆయన చెప్పిన అడ్రసు వెతుక్కుంటూ వెళ్ళాము. ఎన్క్వేరీ రూములో నా బ్యాగ్ బల్ల మీద ఉంది. నా బ్యాగ్ అండి అని అడిగాను. నీ బ్యాగ్ అని నాకు ఏమి గుర్తు అందులో ఏమి ఉన్నాయో! చెప్పు అన్నారు. ఏమి ఉన్నాయో! అన్ని చెప్పాను. బ్యాగ్ ఇచ్చారు. త్వరగా లోపల డబ్బు ఉన్నదా! అని చూశాను. దేవునికి స్తోత్రం నా డబ్బులు ఒక్కరూపాయి కూడ పోలేదు. వేల ప్రజల మధ్య నా బ్యాగ్ పోయి దొరికింది. అది ఎవరి కళ్ళలో పడినా! నాకు దొరికేది కాదు.

ఆపత్కాలమందు ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు. నవ్వు నాకు మొర్రపెట్టు నేను నీకు ఉత్తర మిచ్చెదను అనిన నా దేవుడు సత్యవంతుడు. నాకు బ్యాగ్ దొరకకపోతే మా పరిస్థితి భయంకరంగా! ఉండేది. ఎప్పుడైన తలచుకుంటే నా ఒళ్ళు జలదరించినట్లు, ఒక్కసారి షాక్ తిన్నట్లు ఉంటుంది. ఇంత మేలు చేసిన నా దేవుడ్ని వేనోళ్ళ కొనియాడిన నా ఆశ తీరదు. దేవునికి మహిమ కలుగును గాక! ఆమేన్..!

(సమాప్తం)

కాబట్టి ఇశ్రాయేలీయులమీద పెట్టిన భారములలో వారిని శ్రమపెట్టుటకు వెట్టి పనులుచేయించు అధికారులను వారిమీద నియమించగా, వారు ఫరో కొరకు ధాన్యములను నిలువచేయు

# పీతోను - రామసేస్

**అను పట్టణలను కట్టిరి. నిర్గమ కాండము 1:11**

క్రీస్తు పూర్వం 1290లో ఐగుప్తును అరవై అయిదు సంవత్సరములు పరిపాలించిన రామసెస్II ఇశ్రాయేలీయులను బాధించినవాడు, ఇతని తండ్రి "సేతు" సిరియా స్త్రీని (అష్షూరీయురాలి)ని వివాహము చేసుకొనందున ఇతనిని బైబిల్‌గ్రంధములో యెషయా 52: 4వ వచనం ప్రకారం "అష్షూరు" అన్నారు. దేవుడైన యెహోవా అనుకొనుచున్న దేమనగా, తాత్కల నివాసము చేయుటకై పూర్వకాలమున నాజనులు ఐగుప్తునకు పోయిరి. మరియు అష్షూరు నిరిమిత్తముగా వారిని బాధపరచెను.

పురాతన ఈజిప్టు దేశములో ఇశ్రాయేలీయులు 215 సంవత్సరములు నివశించిన గోషెను రాష్ట్రము నుండి వారు కనాను బయలుదేరిన దారిలో ఈ పట్టణములు నిర్మించబడినవి.

ఎడ్వర్డు పెట్రెక – నెవెల్లి అను వారు ఈ పట్టణములను త్రవ్వకాలు జరిపి వెలికి తెచ్చినవారు. 1840 ప్రాంతములో "టెల్‌ఎల్‌నషూల్" అనబడే పెద్ద మట్టిదిబ్బను "పీతోము"గా లాప్పిన్ అనే వ్యక్తి గుర్తించాడు. దానిని దృవీకరించుటలో యన్. వెల్లి అనే అతను అక్కడ త్రవ్వకాలు జరిపించాడు. ఆ దిబ్బను తవ్వుతు మట్టి తీస్తుంటే, 20 అడుగుల వెడల్పు కలిగి, పెద్ద ప్రహారిగోడ, మధ్యలో ఒక దేవాలయము బయలుపడినవి. ఆ గోడ వెలుపల బాగము ఇటుకలలోను, లోపల బాగము రాళ్ళతోను కట్టబడినది. లోపల దొరికిన "రాతిశాసనము" లలో ఈ పట్టణము రామసెస్ 2చే నిర్మించబడినది అని చెక్కబడినది.

ఆ దేవాలయమును "తోము" అను పట్టణ దేవతకు అంకితము చేయబడినది. ఈజిప్టు బాషలో "పి" అంటే నివాసము కనుక "తోము" అనే దేవుని నివాసము కనుక "పీతోము" పట్టణమైనది. దీనిని "సుక్కోత్" అని కూడ పిలిచారు. నెవెల్లి త్రవ్వకాలలో బయటపడిన శిలా విగ్రహములను పీతోము సుక్కోత్ అనే రెండు పేర్లు కలిగి ఉన్న పీతోము దేవత పేరు ఆ పట్టణమునకు పెట్టబడినది. "బుబాస్టిస్" అని గ్రీకులో పిలిచారు.

ఇశ్రాయేలీయులు రామసెస్ నుండి బయలుదేరి సుక్కోతులో దిగిరి. సంఖ్యాకాండము 33:5 ఈ రెండు పట్టణాలు ఫరో కొరకు ధాన్యాగదులుగా కట్టినా వారు దానిని జయోత్సహముతో విడుదల ప్రకటించుటకును, ఇప్పుడు దేవుని వాక్యము యొక్క యదార్ధతను చాటించుటకును ఏర్పాటైనది.

కాలక్రమములో గ్రీకులో ''పీతోము''ను "హెరెయోపోలీస్" అని పిలిచారు. ఇక్కడనే యోసేపు విడిపోయి, ఇరవై రెండు సంవత్సరాలకు తన తండ్రిని కలుసుకున్నాడు. యోసేపు తన రధము సిద్ధము చేయించి, తన తండ్రియైన ఇశ్రాయేలును ఎదుర్కొనుటకు గోషేనుకు వెళ్ళి అతనికి కనబడెను. అప్పుడతడు అతని మెడమీద పడి ముద్దుపెట్టుకుని ఎంతో ఏడ్చెను.

హిబ్రూ బైబిలును ఐగుప్తులోని అలగ్జాండ్రియాలో డెబ్బయి ఇద్దరు యూదా మత వేదాంతులతో గ్రీకు బాషలోనికి "సెప్టాజెంటు" అనే పేరున తర్జుమా చేశారు. అందు యోసేపు తనరధము సిద్ధంచేసి "హెరియోపోలీస్" లో తన తండ్రిని కలుకున్నాడు. అని వ్రాయబడింది.

యన్. నెవెల్లీ తవ్వించిన త్రవ్వకాలలో బయలు పడిన ఇరవై అడుగుల వెడల్పయిన గోడలో ఎన్నోగదులు కట్టబడి ఉన్నవి. మొత్తం 45 వేల చతుర గజాలు ఆక్రమించి ఉంది. వారు ఇటుకలు చేసిన విధానము కనపరచే అచ్చులు లభించాయి.

ఈజిప్షియన్ ఎక్స్‌ప్లోరేషన్ ఫండ్ తో యన్. నెవెల్లీ

**తరువాయి భాగం 29వ పేజిలో**

# పాతనిబంధన - 39 గ్రంధముల వివరణ

**1 ధర్మశాస్త్ర గ్రంధములు :**

**మోషే యొక్క ఐదుగ్రంధములు**

1) ఆదికాండము : ప్రారంభముల వివరణ పుస్తకము.

2) నిర్గమ కాండము : ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల ప్రయాణము.

3) లేవీయకాండము : శాసనమును ఏర్పరచుట, సమాజిక ఆజ్ఞలు.

4) సంఖ్యాకాండము : జనసంఖ్య చేయుట, అరణ్య ప్రయాణము.

5) ద్వితీయోపదేశకాండము : దేవుని యెదుట అర్పణ కొరకైన మోషే యొక్క పిలుపు.

**2. చరిత్ర గ్రంధములు దేవుని పరిపాలన చరిత్ర.**

6) యెహోషువ 7) న్యాయాధిపతులు 8) రూతు

**(బి) రాజ్య పరిపాలన చరిత్ర**

9) I సమూయేలు (10) II సమూయేలు

(11) I రాజులు (12) II రాజులు

13) I దినవృత్తాంతములు (14) II దినవృత్తాంతములు.

**చెర నివాస జీవితమునకు తరువాత చరిత్ర**

15) ఎజ్రా (16) నెహెమ్యా (17) ఎస్తేరు

**3. కావ్య గ్రంధములు.**

18) యోబు : శ్రమల ద్వారా రెట్టింపు ఆశీర్వాదములు దొరకును.

19) కీర్తనలు : పరిశుద్ధ గ్రంధపు ప్రార్ధన గ్రంధము.

20) పరమగీతములు : నిష్కల్మష ప్రేమ గీతము.

21) విలాపవాక్యములు : దేవుని ప్రజల శ్రమలు, దేవుని మనస్సును గాయపరచుచున్నవి.

**4. జ్ఞానమిచ్చు గ్రంధములు.**

22) సామెతలు : దైవ జ్ఞానోపదేశము

23) ప్రసంగి : సొలొమోను దృష్టిలో జీవిత వివరణ

**5. ప్రవచన గ్రంధములు.**

(ఎ) పెద్ద ప్రవక్తలు

24) యెషయా (25) యిర్మియా

(26) యెహెజ్కేలు (27) దానియేలు

**(బి) చిన్న ప్రవక్తలు :**

(28) హోషేయ (29) యోవేలు (30) ఆమోసు

(31) ఓబద్యా (32) యోనా (33) మీకా

(34) నహూము (35) హబక్కూకు (36) జెఫన్యా

(37) హగ్గయి (38) జెకర్యా (39) మలాకీ.

డి. అబ్రహాం శామ్యూల్ శర్మ
రిటైర్డ్ డిప్యూటీ ఛీఫ్ కంట్రోలర్ నిడుబ్రోలు.

# మీకు తెలుసా?

1. ఆకాశములోనికి స్పేస్ షిప్ ( రాకెట్ ) లేకుండా వెళ్ళిన మొదటి వ్యక్తి ఎవరు ?

2. అగ్నిరథాన్ని వాహనముగా చేసుకొని ఆకాశములోనికి వెళ్ళిన మొదటి వ్యక్తి ఎవరు ?

3. అగ్నిగుండములోకి ఫైర్ ప్రూఫ్ దుస్తులు లేకుండా వెళ్ళి వచ్చిన మొదటి వ్యక్తులు ఎవరు ?

4. చిన్న రాయిని నేటి ఆధునిక యుగంలోని బుల్లెట్ వలె వాడి శత్రువుని చంపిన మొదటి వ్యక్తి ఎవరు ?

5. ఆక్సిజన్ మరియు సబ్‌మెరైన్ లేకుండా సముద్రపు అడుగునకు వెళ్ళిన మొదటి వ్యక్తి ఎవరు?

5.యోనా
4.దావీదు
3.షద్రకు, మేషాకు, అబేద్నెగొ
2.ఏలియ
1.హనోకు

# ఎఫెసులో - పౌలు

పరిశుద్ధుడైన పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అది ఎఫెసీయులకు మాత్రమే కాదుగాని, అన్ని సంఘాలను దృష్టిలో ఉంచుకొని వ్రాసిన ఉత్తరం.

ఊరి పేరు వ్రాయకుండా............లో ఉన్న సంఘమునకు అని వ్రాయబడింది. అక్కడ వదలివేయబడిన స్థలములో ఆది ఎక్కడికి పంపించాలో ఆ ఊరి పేరు వ్రాసేవాడు. అదే విధముగా రోమీయులకు వ్రాసిన పత్రిక కూడ ఎఫెసుకు వచ్చియుండేది. ముగింపు కొంత మార్పుతో ఉండేది.

తరతరాలుగా ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక పౌలు రోమా పట్టణంలో ఖైదీగా ఉండి, సీజరు యొక్క తీర్పుకొరకు వేచి ఉండిన చివరిదినాలలో వ్రాసినట్లు భావించబడింది. అదే విధముగా కొలస్సియులకు వ్రాసిన పత్రిక, ఫిలిప్పీ యులకు వ్రాసిన పత్రిక, ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక ఈ నాలుగు చెరసాల పత్రికలుగా చెప్పబడినవి. అయితే ఏ చెరసాలనుండి వ్రాయబడినవి? ఈ పత్రికలలో దేనిలో కూడ ఆ సంగతి తెలుపబడలేదు.

రెండు సంవత్సరములు కైసరియలోని చెరసాలలో ఉన్నప్పుడు వ్రాసి ఉండవచ్చని కొందరు భావించినప్పటికి ఎక్కువమంది సమ్మతించలేదు. ఒక రాత్రి ఫిలిప్పీ పట్టణంలో చెరసాలలో ఉన్నాడు. అయితే పౌలుగాలు చాల పట్టణాలలో చాలసార్లు చెరసాలలో ఉన్నాడని మాత్రం ఆయన ఉత్తరాల ద్వారా మనకు అర్ధమవుతుంది. ఎఫెసు పట్టణము నుండి ఆయన బయలుదేరిన కొద్దిరోజులలోనే కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో, ఈ విషయాలు ఆయన చర్చించారు.

ఒక శతాబ్ధం నుండి "ఎఫెసి సిద్ధాంతము" వినిపిస్తుంది. ఈ సిద్ధాంతము ప్రకారం పౌలు తన రెండవ కొరింథీ పత్రిక ప్రకారము ఆనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని అని వ్రాశాడు. ఎన్నిసార్లు, ఏ ఏ పట్టణాలలో చెరసాలలో ఉన్నాడు వ్రాయలేదు. ఎఫెసు పట్టణంలో ఆయన చేసిన సేవ, అద్భుమైనది. అపాయకరమైనది.

ఎఫెసులో వచ్చిన కష్టాలనుగురించి పౌలుగారు అదేమనగా వేము బ్రతుకుదుమను నమ్మికలేక యుండునట్లుగా మా శక్తికి మించిన అత్యధిక భారమువలన కృంగిపోతిమి. మరియు మృతులను లేపు దేవుని యందేగాని మా యందేమాకు మేము నమ్మికలేదు. అని మరలా – నేను ఎఫెసులో మృగములతో పోరాడిన యెడల అంటాడు. పౌలు ఎఫెసులోని చెరసాలలో అనేకసార్లు లేక కనీసం ఒక్కసారైనా ఉన్నాడన్న నమ్మకము కలదు అన్నాడు ప్రొఫెసర్ డంకన్. చెరసాల పత్రికలను మనము రోమాను దృష్టి పెట్టకుండా ఎఫెసు చెరసాలలో ఉండి వ్రాసినట్లు భావిస్తే, అసలు సంగతి పూర్తిగా అర్ధమౌతుంది.

ఫిలోమోను పత్రికలో రెండు ఆసక్తికరమైన విషయాలు మనం చూస్తాము. తన యజమాని యొద్ద నుండి పారిపోయిన ఒనేసిము – దగ్గరలో వందమైళ్ళ దూరములో ఉన్న ఎఫెసు పట్టణము, నాటిదినాల్లో కాస్మోపాలిటన్ సిటి అయియుండి అర్తిమదేవి గుడిలో వేలాదిమంది సంఘ విద్రోహులు, గుండాలు అన్నిరకముల అసాంఘిక శక్తులు దేశదేశాల నుండి వచ్చి, తలదాచుకొనగా లేనిది తనుమాత్రం వెయ్యిమైళ్ళు, రెండు సముద్రాలు దాటి రోమా పట్టణములో తలదాచుకోవటానికి పారిపోవటం కష్టం కనుక పౌలుగారు ఎఫెసులో చెరసాలలో ఉన్నప్పుడే ఒనేసిము పరిచయ మైయ్యాడు.

తర్వాత ఫిలోమోముకు పౌలుగారు ఉత్తరం వ్రాస్తూ, నేను నీకనుగ్రహింపబడుదునని నిరీక్షించుచున్నాను. గనుక నా నిమిత్తము బస సిద్ధము చేయుము అని వ్రాశాడు. పౌలుగారు కాని రోమా చేరలో ఉంటే, ఆయన ఎప్పుడు విడుదల పొందుతాడు? పొందిన తర్వాత వెయ్యిమైళ్ళు ఓడ ప్రయాణం ఎన్ని రోజులు? వందమైళ్ళ దూరంలో ఉన్న (ఎఫెసు) చెరసాలలో ఉంటేనే కాని, బస సిద్ధం చెయ్య మనడు కదా?

ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 4:22లో "కైసరు"

**తరువాయి భాగం 15వ పేజీలో**

# అల్ఫా ఓమెగ



బి.ఎ.విజయం, బేస్తవారిపేట.

1971వ సంవత్సరం ట్రైనింగు స్కూలు మూసి వేయటం ద్వారా ప్రారంభమైన ఎ.బి.యం.కాంపౌండు పతనం 2010వ సంవత్సరములో పూర్తి అయ్యేటట్లు ఉంది. ఏదేను తోటతో పోల్చదగినట్టి ఎ.బి.యం. కాంపౌండు ఈ నాడు పరులచేతుల్లో పడి దేనికి పోలికలేకుండ దౌర్భాగ్య స్థితిలో ఉంది. సీతాఫలాలు, జామ, సపోట మొదలగు పండ్లను ఇచ్చిన పండ్లతోట నేడు మచ్చుకు కన్పించదు. కాంపౌండులోనున్న వంద వేపచెట్లలో ఒక్కటి కూడా కన్పించదు. అలాగే 1971-2010 సంవత్సరాల మధ్య కాలంలో అప్పుడప్పుడు ఎ.బి.యం. ఆస్థులు అమ్ముకుంటున్నారనే వార్తలు మనం కూడా వింటూనే ఉన్నాం. కాని ఆఖరుగా 2-12-2009వ. తేదితో బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు ఆస్థుల అమ్మకాలన్నీ పూర్తి అయినట్లే, చివరకు సమాధుల తోటలో ఉన్న 13 ఎకరాల స్థలంలో కూడా ఎనిమిది ఎకరాలు పరుల హస్తగతమై పోయింది. ఇంకా ఏదైనా కాస్తో, కూస్తో మిగిలియుంటే "ఆస్థుల పరిరక్షణ కమిటీ" వారు అంటే ఎ.బి.యం. ఆస్థుల అమ్మబడకుండా రక్షించే వారన్నమాట ఇప్పుడు ఈ కమిటీ వారు సహితం ఆస్థుల పరిగె భక్షకులుగా మారి ఇదిగో ఇక్కడ ఐదు సెంట్ల స్థలం మిగిలిపోయింది. అదిగో అక్కడ బంగళా వెనుక వైపు ఇంకొక ఐదు సెంట్లు స్థలం మిగిలి పోయింది అంటూ, పంట పొలాల్లో పరిగె ఏరుకొనే వారిలాగ మిగిలిన స్థలాలన్నీ కొలతలతో సహా అధికారులకు తెలియ చూపుచు, అమ్మకాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తూనే ఉన్నారు. ఇక ఏముంది ఆ పరిగె కూడా పోతుంది. చివరకు బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు పూర్తిగా నాశనమైపోతుంది. "పోతుంది ఎమిటి?" ఇప్పుడే పూర్తిగా పతనమైపోయింది. అల్ఫాలో ఏదేను తోటతో పోల్చదగిన బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు ఓమెగాలో శపించబడిన యెరికో పట్టణంతో పోల్చడానికి సహితం అర్హత కోల్పోయిన బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు.

ఎ.బి.యం. ఆస్థులు అమ్ముకుంటున్నారు అనే వార్తలు తరచూ వింటూనే ఉన్నాము. కాని ఎందుకు అమ్ముచున్నారు? ఎవరు అమ్ముచున్నారు? అనే ప్రశ్నలకు సరియైన జవాబులు తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు. మొట్టమొదటిగా అసలు ఎ.బి.యం. ఆస్థులు ఎందుకు అమ్ముతున్నారు? అమ్మవలసిన అవసరము ఏమొచ్చింది? అని ఎవరినైనా ప్రశ్నిస్తే ఠక్కున వారు ఇచ్చే సమాధానము ఏమిటో తెలుసా! పేదలైన పాస్టర్ల జీతాల కోసం అని, పాపం పేద పాస్టర్లు వారికి నెలకు ఎంత జీతం ఇస్తున్నారో తెలియదు. ప్రతి నెల క్రమంగా ఇస్తున్నారో, లేదో తెలియదు. సంవత్సరంలో ఎన్ని నెలలు జీతం ఇస్తున్నారో తెలియదు కాని సదరు పాస్టర్లు రోజుకు కనీసం ఒక్కపూట అయినా భార్యా, బిడ్డలతో కడుపునిండా తింటున్న దాఖలాలు మాత్రం లేవు.

రెండవదిగా బేస్తవారపేట ఎ.బి.యం. ఆస్థులు అమ్మింది ఎవరు? యస్.టి.బి.సి. వారా లేక బి.సి.టి.సి. వారా అంటే ఈ ప్రశ్నకు కూడా సమాధానము తెలియదు. ఎందుకంటే యస్.టి.బి.సి వారు బి.సి.టి.సి. వారు ఒకరిపై ఒకరు నేరారోపణలు చేస్తుంటే ప్రజలు నిజాన్ని గ్రహించేలేక పోతున్నారు. 1971వ సంవత్సరము నుండి బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు పతనానికి నాంది పలికిన యెహోవ దేవుడు తన నిర్దిష్టమైన దీర్ఘకాలిక ప్రణాళికను అమలు పర్చుటకు అటు యస్.టి.బి.సి వారిని ఇటు బి.సి.టి.సి. వారిని కేవలం అమలు జరిగించే సాధనములుగా మాత్రమే ఉపయోగించుకున్నాడేమో! గాని ప్రస్తుతం బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు దౌర్భాగ్య స్థితికి కారణం వీరెవరు కాదేమో? అనిపిస్తుంది. మరి అలాగైతే జరిగిన ఈ విధ్వంసమంతటికి కారణం ఎవరు?

కారణం ఎవరంటారా? "రాజుల చేత పాలింపబడిన యెరికో పట్టణం శపించబడి నాశనం అవటానికి కారణం ఎవరు? యస్.టి.బి.సి. వారా? లేక బి.సి.టి.సి. వారా?" చెప్పండి. అలాగే సొదొమ గొమొఱ్ఱాలు అగ్ని గంధకములచే కాల్చివేయబడటానికి కారణం ఎవరు? యస్.టి.బి.సి. వారా? లేక బి.సి.టి.సి. వారా? కారణం వీరెవ్వరు కాదు కాని అక్కడ ఉంటున్న ప్రజలలో కొందరు

జరిగించిన అసాంఘిక కార్యకలాపాలే అందుకు కారణం. దేవుని భయం లేకుండా, ఆయన మాటను నిర్లక్ష్యం చేయటమే బలమైన కారణం. అలాగైతే బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు యొక్క ప్రస్తుతం దౌర్భగ్య స్థితికి కారణము ఎవరు? అని స్థానికులు కాసేపు తమ ఉద్రేకాలను, ఆవేశాలను అవన్నీ ప్రక్కన పెట్టి, వారికి వారే తమ ఆత్మ విమర్శన చేసుకుంటే నిజాలు తప్పక వెలుగుచూస్తవి. ఎ.బి.యం. బంగళాలో దొరలు ఏ గదిలో మోకరించి ప్రార్థించారో, అదే గదిలో అదేచోట అన్యదేవతల పూజలు జరుగుచున్నవి. అయితే యెహెజ్కేలు 5:11లో ప్రభువగు యెహోవా వాక్కు ఏమనగా! “నీ హేయదేవతలన్నిటిని పూజించి నీవు చేసిన హేయమైన క్రియలన్నిటి చేత నా పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచితివి గనుక కరుణా దృష్టియైనను, జాలియైనను లేక నేను నిన్ను క్షీణింపజేసెదనని నా జీవముతోడు ప్రమాణము” చేయుచున్నాను.

నిజాలు ఎప్పుడు చేదుగానే ఉంటవి. చేదుగా ఉన్నవి గదా! అని బయటికి రాకుండా మనస్సాక్షిని చంపుకొని నిజాన్ని దాచిపెడితే, నిజాలు చేదుగా ఉంటవి అని సెలవిచ్చిన సదరు మహానుభావులే నిజం నిప్పు లాంటిది అని కూడా సెలవిచ్చారు. ఆ నిప్పులాంటి నిజం “ఏదో ఒకరోజున మండుతూ బయటకు వచ్చి, బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు పతనానికి కారకులైన వారిని పశ్చాత్తాపముతో అంగీకరించేలాగ చేస్తుంది. కాని ఏమి లాభం? జరగవలసిన నష్టమంతా” జరిగిపోయింది.

పశ్చాత్తాపం కోసం ఓపికతో కనిపెట్టి ఉంటే మనము, మన కుటుంబాలు కూడా పతనము కావలసి వస్తుందేమో? కనుక నాశన దూత ఎ.బి.యం. కాంపౌండు పనిని పూర్తిచేసి, అరౌనా యొక్క కళ్ళము దాటకముందే త్వరపడి ప్రభువు సన్నిధిలో మోకరించి పతనమైన మన ఎ.బి.యం. కాంపౌండు కొరకు ఒక్క కన్నీటి బొట్టును ఆయన పాదముల చెంత రాల్చితే, “తొట్రిల్లకుండా మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్ధోషులనుగా నిలువబెట్టుటకు..... యుగ యుగములు కలుగును గాక! ఆమేన్..!” యూద 24.

**(సమాప్తం)**

# The Matchless of Jesus

The wondrous name of Jesus, none to equal,
The highest name on earth or in Heaven,
Mighty name whom all should call,
The key name true for Heaven to open.

The only name to cleanse our sins,
To turn our curse to a great blessing,
In all our struggles, this name gives wins,
The dampened hearts begin to sing.

The sick and suffering pray in this name,
Powerful name to touch and heal,
The blind, the deaf, the dumb and the lame,
All freed from bonds and pray and kneel.

Name amazing! a dread to devils!
A name synonymous to love eternal,
Love that pardons, all the evils,
And burns and buries all that is carnal.

Jesus, the way the truth and life,
Jesus the Saviour, Redeemer and God,
Giving us peace in the midst of strif,
To live forever in the kingdom of God!

Help us to love the name of Jesus,
Building our faith on the rock of Jesus,
Holding his hand and walking with Jesus,
With the blessed hope of living in the king
dom of Jesus!

Smt. Kamala Sarojini Devi
Nandyal

# సువార్తలలోని యేసు కథ



యేసును భోజనమునకు పిలిచిన పరిచయ్యుని మొదలుకుని ఆ విందుకు హాజరైన ప్రతి ఒక్కరి దృష్టి యేసు మీదనే కేంద్రీకృతమై ఉన్నది. ఆయన ఏమి చేస్తాడో? పెద్దల పారం పర్యాచారాన్ని దేనిని మీరుతాడు. దేవుని ఆజ్ఞల కంటే పరిసయ్యుల భక్తి లాగ ఉన్నాడా? అని గమనిస్తుంటారు. కానీ యేసు ప్రభువు చూపులో ఏ ఒక్కరు తప్పించుకోలేరు.

ప్రతి వ్యక్తి తనను ఇతరుల కంటే ఉన్నతముగా భావించుకుంటాడు. అలా భావించుకొని, విందుశాలలో ఉన్నతమైనచోట కూర్చుండుటకు తాపత్రయ పడుతుంటారు. జలదరి రోగిని స్వస్థపరచిన తర్వాత ఆయన అందరివైపు చూస్తూ – మీరు విందుకు ఆహ్వానింపబడినప్పుడు మీకంటే ముఖ్యమైన అతిథులు కూడా ఆహ్వానించబడి ఉంటారు. కనుక ముందుస్థానాలలో కూర్చోకండి. అలాచేస్తే ముఖ్యమైన వ్యక్తిని ఆహ్వానించినవాడు వచ్చి నీతో ఈ స్థలం అతనికి ఇవ్వు అంటాడు. నీవు అవమానించబడి చివరన ఉన్న స్థలంలో కూర్చుండవలసి వస్తుంది. అందువలన నిన్నెవరైనా ఆహ్వానిస్తే చివరన ఉన్న స్థలంలో కూర్చో. అలా చేస్తే నిన్ను ఆహ్వానించిన వ్యక్తి నీ దగ్గరకు వచ్చి మిత్రమా ముందుకు వచ్చి మంచి స్థలంలో కూర్చో అని అంటాడు. అప్పుడు అక్కడ ఉన్న వాళ్ళలో నీ గౌరవం పెరుగుతుంది.

విందుకంటే ఉన్నత స్థలం ఆక్రమించినవాడు అల్పస్థానానికి దించబడతాడు. తనంతట తాను అల్ప స్థానాన్ని ఆక్రమించినవాడు ఉన్నత స్థానానికి ఎత్తబడతాడు అని తనను విందుకు పిలిచిన పరిసయ్యుని వైపు తిరిగి నీవు భోజనానికి కానీ, విందుకు కానీ ఆహ్వానించినప్పుడు మీ స్నేహితుల్నికానీ, మీ సహోదరుల్నికానీ, మీ బంధువులను కానీ, ధనవంతులైన ఇతరుల్ని కానీ, మీ ఇరుగు పొరుగు వారిని కానీ ఆహ్వానించకండి. అలా చేస్తే వాళ్ళు మరలా మిమ్మల్ని ఆహ్వానిస్తారు. అప్పుడు వాళ్ళ రుణం తీరిపోతుంది. గనుక మీరు విందు చేసినప్పుడు పేదవారిని, వికలాంగులను, కుంటివాళ్ళను, గ్రుడ్డివారిని ఆహ్వానించండి. వాళ్ళు మీ రుణం తీర్చలేరు. కనుక మీరు ధన్యులౌతారు. ఎందుకంటే మంచి వాళ్ళు మళ్ళీ బ్రతికి వచ్చినప్పుడు దేవుడు మీరు చేసిన మంచిపనికి, మంచి బహుమతిని ఇస్తాడు.

అక్కడ ఉన్న పరిసయ్యుల బృందము, బంధువులు అందరు వేడెక్కి బరువుగా ఉన్నారు. ఈ పరిస్థితిని సరిచెయ్యటానికి అక్కడ భోజనానికి కూర్చున్న వారిలో ఒకరు దేవుని రాజ్యంలో జరిగే విందులో పాల్గొన్న వారు ధన్యులు అన్నాడు. యేసు ఇలా చెప్పాడు – ఒకడు పెద్ద విందు చేయదలచి చాలామందిని ఆహ్వానించాడు. వంటలు పూర్తయిన తర్వాత అతను – విందు అంతా సిద్ధం అని చెప్పమని తన దాసులతో కబురు చేశాడు. కానీ అందరు ఒకే రీతిలో తలా ఒక రీతిగా సాకులు చెప్పారు.

మొదటివాడు నేను పొలం కొన్నాను. ఇప్పుడే వెళ్ళి ఆ పొలం సంగతి చూడాలి నన్ను క్షమించు అన్నాడు. రెండవవాడు నేను అయిదు జతల ఎడ్లు కొన్నాను. వాటిని చూడ వెళ్తున్నాను అన్నాడు. మూడవవాడు నేను ఈ రోజే పెండ్లి చేసుకున్నాను. విందుకు నేను రాను అని చెప్పాడు. ఆ సేవకుడు తిరిగి వచ్చి జరిగిన సంగతులన్నీ విందు యజమానికి తెలిపాడు. విందుకు రాలేనని చెప్పిన వారందరికి విందు విషయమై ముందుగానే తెలుపబడింది. అయినా విందు యజమాని మాటను గౌరవించలేదు. అంతే కాక ఆ విందులో పాల్గొనుట ఎంత ధన్యతో గుర్తించలేదు. వారి చెప్పిన సంగతులన్నీ విందుకు హాజరగుటకు అడ్డమేమీ కాదు. కనుక విందు యజమాని 'మీరు వెంటనే పట్టణంలోని అన్ని వీధులలో ఉన్న పేదవాళ్ళను, వికలాంగులను, గ్రుడ్డివారిని, కుంటివారిని పిలుచుకొనిరమ్మన్నాడు.

ఆ పనివాళ్లు యజమాని చెప్పినట్లుగానే చేసి వచ్చి అయ్యా! మీరు చెప్పినట్లుగానే చేశాము. కాని విందుశాలలో ఇంకా ఖాళీగానే ఉన్నది అన్నారు.

అప్పుడు ఆ యజమాని అట్లయితే మీరు ఊరి వెలుపల ఉన్న రహదారులలోనికి, పొలాలలోనికి వెళ్ళి

కనబడిన వారందరితో మీరందరు విందుకు వచ్చి, నా ఇల్లు నిండి పోయేటట్లు చెయ్యమన్నాడు. అంతేకాదు, ముందుగా నేను విందుకు పిలిచిన వారిలో ఒక్కరైనను ఈ విందు రుచి చూడరు అని చెప్పాడు.

**(సశేషం)**

---

**23వ పేజి తరువాయి భాగం**

గోషేను రాజధాని పట్టణమైన "సాఫ్టెల్‌హెన్నా"ను వెలి తీసారు.

మోషే, అహరోనులు ఫరో యొద్దకు వచ్చి, ఇశ్రాయేలీల విడుదలకై మాట్లాడిన తర్వాత ఇటుకలు కాల్చుటకు ఇక మీదట గడ్డి ఇవ్వవద్దు అన్నాడు. ప్రజలు గడ్డికి మారుగ కొయ్యలు కూర్చుటకు ఐగుప్తు దేశమంతట చేదరిపోయిరి. కనుక వారి కట్టుబడిలో తగిన నాణ్యత ఈ పట్టణాలలో చూడవచ్చు. గడ్డి సమృద్ధిగా ఉన్నప్పుడు ఇటుకలు మంచిగా ఉన్నాయి. తర్వాత ఇటుకలు నాసి రకంగా ఉన్నవి. ఈ విధముగా బైబిలులో చెప్పబడిన ప్రతి మాటను ఈ రామసేన్, పీతోము పట్టణాలు నిరూపిస్తున్నాయి.

యన్. నెవెల్లీ తర్వాత "పెట్రేమ్" అనే పురావస్తు శాస్త్రవేత్తలు పీతోము రామసేన్‌లలో త్రవ్వకాలు పది సంవత్సరాలు కొనసాగించి, అద్భుతమైన బైబిలు చరిత్రను వెలికి తెచ్చారు. "పెట్రేయ్" 1886 నుండి "టెల్ డిఫెన్నా" అనే చోట అనేక మట్టి దిబ్బలను తూర్పు డెల్టా ప్రాంతములో వెలికి తీసారు. డాఫిని అనే మాటకు మారుపదమే అరబ్‌లో డిఫెన్నా, హీబ్రూ బాషలో "తహపనేసు"గా మారింది. తపహనేసు బయల్పడిన తర్వాత యెషయా, యిర్మియా గ్రంథములలోని అనేక యాదార్థములో, అనేక విషయాలు బైబిలును నిరూపిస్తాయి.

**(సమాప్తం)**




**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# క్రైస్తవ్యం అనే కలుపు పీకేయండి - బి.జె.పి.

ఆగష్టు, 15, బెంగుళూరు : దేశ జనాభా భావి భారత దేశానిర్దేశం కొరకు 63 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ తరుణంలో మతాన్మాదులు పదవీకాంక్షిత జన పీడిత రాజకేయ నాయకులు మరోమారు తమ ఆలోచనలను స్వాతంత్ర దినోత్సవంలో రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాక సాక్షిగా ప్రతిజ్ఞ పూనారు.

2008లో కర్ణాటకలో మత రాజకీయ పార్టి బిజెపి అధికార పగ్గాలు చేపటినప్పటి నుండి ఆగష్టు 15న ఇద్దరు ప్రొటెస్టంట్ క్రైస్తవులపై జరిగిన దాడితో 200 సంఖ్యను పూర్తి అయింది.

ఆగష్టు 15న జరిగిన స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న బిజెపి గౌరవ శాసన సభ్యుడు జాతీయ హైందవ నాయకుడు శ్రీ ప్రహ్లాద్ రెమాని కర్ణాటకలో క్రైస్తవ్యం అనే కలుపును పీకిపారేసే వరకు తను విశ్రాంతిగా ఉండనని బహిరంగ ప్రకటన చేశాడు.

"క్రైస్తవ్వపు బీజాలు నాటబడకుండా, పెరగకుండా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని" పిలుపునిచ్చాడు.

రెమాని వంటివారు మరొకరు ఇలాంటి సంఘ విద్రోహ పిలుపులు ఇవ్వకుండా, మతకల్లోలాలు సృష్టించకుండా శాసన సభ్యులందరికి తగిన రీతిలో సూచనలు ఇవ్వాలని బెంగుళూరు ఆర్చ్ బిషప్ వెర్నార్డ్ మెరాస్ కర్ణాటక గవర్నర్ హెచ్ భారద్వాజగారికి విజ్ఞప్తి చేశారు.

సేకరణ : http: // www. aslanews-it/ news - en/ weed-out- christianity,- says- Hindu- BJP- nat...

# సౌత్ కొరియా మిషనరీల అరెస్ట్

ఆగష్టు 11, మహారాష్ట్ర : మహారాష్ట్ర రాష్ట్రంలోని పిమ్ప్రి చిన్చ్వాడ ప్రాంతంలో ఆగష్టు 11 బుధవారం నాడు ఐదురుగు సౌత్ కొరియా దేశపు మిషనరీలతోపాటు వారికి సహాయకులుగా ఉన్న భారతీయులను బలవంతంపు మతమార్పిడి నేరం క్రింద అరెస్ట్ చేశారు.

వివరాలను పరిశీలిస్తే అజ్మీర కాలని, సంత్ తుకారం నగర్ మరియు పిమ్ప్రి చిన్చ్వాడ ప్రాంతాలలోని క్రైస్తవుల గృహాలను దర్శించి, కరపత్రికలు పంచి బైబిల్ ధ్యానాలు నిర్వహిస్తున్న వీరిపై కొన్ని మతతత్వ గ్రూపులు మరియు భారతీయ జనతా పార్టి కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తాము మతమార్పిడులు చేయటం లేదని కనీసం ఏ క్రైస్తవేతరుల గృహాలను కూడ దర్శించిలేదని మిషనరీలు తెలిపారు.

షాన్ జీయో, సాన్ చ్యుచ్యు, సిమ్ సుమిన్, జంగ్ కునయ్, ఫోమ్కింగ్సూ అనే అయిదుగురు మిషనరీలను అదుపులోకి తీసుకొని 13వ తేది శుక్రవారం పూనె పోలీసులు విడిచిపెట్టారు. వీరిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు.

# North East West South వార్తలు

## ఒరిస్సాలో మళ్ళీ ఘాతుకం

ఆగష్టు 27, ఒరిస్సా : ఒరిస్సాలో మరో క్రైస్తవుడు దారుణ హత్యకు గురయ్యాడు. టిమాంగియాకు చెందిన విశ్‌కేషన్ ప్రదాన్ ఆగష్ట్ 27న కిరాతకంగా హత్యచేయబడ్డాడు. ఆయన మృతదేహాన్ని రాయ్‌కియా అడవిలో చెరువు దగ్గర కనుగొన్నారు.

47 సంవత్సరాల ప్రదాన్, మాజీ ఆరెస్సెస్ నాయకుడు. మూడు సంవత్సరాల క్రితం యేసు క్రీస్తును తన రక్షకునిగా అంగీకరించాడు. స్థానిక బాప్టిస్ట్ సంఘ సభ్యుడైన ప్రదాన్ హత్య వెనుక గల కారణాలు ఇంకా వెలికిరాలేదు. రాయ్‌కియా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇస్లామిక్ బైబిలు

ఈజిప్ట్‌లో ఒక ఇస్లామిక్ ప్రచురణ సంస్థ ఒక కల్పిత బైబిలును ప్రచురించింది. క్రైస్తవులు ఇప్పుడు వాడుతున్న బైబిలు కల్పితమనీ, అది నిరూపించేందుకే ఈ కొత్త వెర్షన్ ప్రచురించినట్టు ఇస్లామిక్ ఎన్‌లైటెన్‌మెంట్ పబ్లిషింగ్ హౌస్ యజమాని అబూ ఇస్లాం అబ్దుల్లా తెలిపారు. ఇదిలా ఉండగా, ఇస్లాంకు అనుకూలమైమ భావాల్ని, ఇందులో చొప్పించి, అసలైన బైబిలు భావాల్ని వక్రీకరించే ప్రయత్నమే ఈ కొత్త బైబిలు ప్రచురణ అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై ఈజిప్ట్ అంటార్నీ జనరల్‌కు ఫిర్యాదు చేయబోతున్నట్లు కాప్టిక్ చర్చి ప్రకటించింది. ఇది కేవలం క్రైస్తవ్యాన్ని అవమానించేందుకు చేస్తున్న పనిగా కాప్టిక్ చర్చి బిషప్ అబ్దెల్ మెస్సి బాస్తిత్ పేర్కొన్నారు. "క్రైస్తవులు కూడా తమ దృష్టి కోణంలోంచి ఖురాన్‌ను రాసి ప్రచురిస్తే ఎలా ఉంటుందో ఆలోచించండి" అని ఆయన విజ్ఞప్తి చేసారు.

## ఇస్లాం పీస్ టి.వి. క్రైస్తవుల వ్యతిరేకి

ప్రస్తుతం శాటిలైట్ ద్వారా ప్రసారం అవుతున్న పీస్ టి.వి.లో ఇస్లాం మతాన్ని బలపరచే కార్యక్రమాల కంటే క్రైస్తవ్యంపై దాడికి ఒక ఆయుధంగా డా॥నాయక్ కార్యక్రమం ప్రాధాన్యమిస్తుంది. ఈ కార్యక్రమములన్ని పొట్టకూటి కోసమే అని, విమర్శించటం ద్వారా ఇస్లాం మత చాందసవాదులనుండి విరాళాలు సేకరించి, ధన వృద్ధి చేసుకునే పనేనని పలువురు క్రైస్తవులు "హన్నాకృప" జరిపిన అభిప్రాయ సేకరణలో అభిప్రాయపడ్డారు.

ఇటువంటి కార్యక్రమాలు మత విద్వేషాలు రెచ్చగొట్టే పనేనని అభిప్రాయపడ్డారు. కావున క్రైస్తవులు ఇటువంటి ఛానల్స్ చూడకుండా ఉండాలని క్రైస్తవులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి ఛానల్స్‌ను గవర్నమెంటువారు ప్రసారం కాకుండా నిలిపివేయాలని అభిప్రాయపడ్డారు.